# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*




వైణిక సార్వభౌముడు **చిట్టిబాబు**

(October 13, 1936 - February 9, 1996)

Bulk Rate
US Postage
Paid

Address Correction Requested

FEBRUARY 1996

# తెలుగు జ్యోతి

**********************************

సంపుటి:13 ఫిబ్రవరి 1996 సంచిక:2

**********************************

THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

450 Westend Ave. # 60, North Plainfield, NJ 07060

తెలుగు కళా సమితి



**Board of Trustees**
**1996 & 1997**

*President*
Dr. Rama K. Jonnada
77 Hillcrest Avenue
Morristown, NJ 07960
P: (201) 267-1764
F: (201) 455-0874
emai: jonnada1 @
chelsea.ios.com

*Secretary*
Mr. Raghav Ponnaluri
450 Westend Ave., #60
No. Plainfield, NJ 07060
P: (908) 754-2063

*Treasurer*
Mr. Seshu Tatikola
P: (908) 238-1681
F: (908) 238-1681

**Committees**

*Annual Cultural Events*
Mr. C. Siva Kumar
(908) 417-5921

*Membership Services & Community Affairss*
Mr. Satyanarayana Jasti
(516) 294-8424

*Special Programs*
Dr. D. Srinivasa Rao
P: (914) 838-0840
email: dsr@vnet.ibm.com

*Editor, Telugu Jyothi*
*Dr. Kidambi Raghunath*
*1 Woodlake Drive*
*Piscataway, NJ 08854*
*P: (908) 463-0876*
*F: (908) 463-1221*


ముఖచిత్రం:

**కీ.శే. చిట్టిబాబు**

1936–1996

## మామాట

ఈ సంచిక ప్రచురించే సమయానికి శ్రీ చిట్టిబాబుగారి అకాలమరణవార్త గురించి తెలిసొచ్చింది. ఆ సంగీతమూర్తికి నివాళిగా కొన్ని రచనలనిందులో పొందుపరిచాము. గత యాభై సంవత్సరాలుగా కర్ణాటక సంగీత ప్రపంచములో రసజ్ఞులచే గుర్తింపబడి కొనియాడబడుతున్న తెలుగు కళాకారులు బహుకొద్దిమందే. ఈ మధ్య ఈ సంఖ్య యింకా తగ్గిపోతున్నది. దీనికి కారణము ఆంధ్రదేశములో ఈ సంగీతకళకు తగిన ఆదరణ, పోషణ, ప్రోత్సాహము లేకపోయినందువల్లనే. విద్వత్తుగలవారు, పైకెదుగగల స్తోమత, ఆసక్తి కలవారు కూడా, స్థానికంగా గుర్తింపు లేకపోయినందువల్ల, చెట్టులేని చోట ఆముదపుచెట్టే మహావృక్షము అన్న సామెతకనుగుణంగా తమ విద్యనభివృద్ధి చేసుకోలేకపోతున్నారు. పలుచోట్ల రాణింపలేకపోతున్నారు. ద్రవిడ సంస్కృతిలో ఒకభాగమైన ఈ ప్రధాన కళను పోషించడం, కళాకారుల కచ్చేరీలకు పెక్కు సంఖ్యలలో హాజరై వారికి ప్రోత్సాహాన్నివ్వడం ద్వారా మన సంస్కృతిని వ్యాపింపజేయడానికి, నిలబెట్టుకోవడానికి దోహదం చేసినవాళ్ళమవుతాము. ఈ కర్తవ్య నిర్వర్తనకోసమే గత 13 సంవత్సరాలుగా తెలుగు కళా సమితి సంగీత త్రిమూర్తి దినోత్సవాలను ప్రతియేడూ మార్చి,ఏప్రెల్ నెలలో నిర్వహిస్తూన్నది. ముఖ్యంగా యువతరాలకు ప్రాధాన్యతనిస్తూ వారి కచ్చేరీలను ఏర్పాటుచేస్తున్నది. సుమారు 250 మంది హాజరవుతూన్న ఈ కార్యక్రమములో తెలుగువారి సంఖ్య 15 శాతముకన్నా ఎక్కువ ఉండడంలేదంటే చాలా బాధపడవలసిన విషయం. సంవత్సరానికొక్కరోజున జరుగుతున్న ఈ ఉత్సవాలలో మనం కూడా పాల్గొని ఈ సంస్కృతిని నిలబెట్టుదాం అనుకునే తెలుగువాళ్ళ సంఖ్య ఎక్కువవుతోంది అనుకోవడం కలలోని విషయమా? లేక విజ్ఞానులైన అమెరికా తెలుగువాళ్ళు నిజంగా ప్రయత్నించగలరా?....... ఏమో.........

ఇట్లు, తమనేస్తం.... .కి.ర.

## విషయసూచిక


| | |
|---|---|
| 1. మామాట.................... | 2 |
| 2. From the President......... | 3 |
| 3. భారతీ వాత్సల్యం....పద్యకవిత..మాడుగుల భాస్కరశర్మ | 3 |
| 4. ఓం...... పాట.........చిట్టిబాబు కవిత | 6 |
| 5. మిత్రునికి నివాళి...గేయం...శొంఠి శారదాపూర్ణ | 6 |
| 6. చిట్టిబాబు ఘనత | 7 |
| 7. మెఱపులు....వేమూరి వేంకటరామనాధము | 8,9 |
| 8. హైదరాబాదులేఖ......ముదిగొండ శివప్రసాద్..... | 11 |
| 9. 20 Questions....Bharati Kalasapudi..... | 13 |
| 10. Matrimonials..... | 16 |
| 11. In Praise of Lord Siva ..P. Venugopala Rao | 17-19 |
| 12. కాంతికణం...గేయకవిత.....పి.వి.జి. | 20-21 |
| 13. Where Are We Going?... Murty P. Bhavaraju | 22,23 |
| 16. మల్లికార్జునయ్యా!.....పాట...దూసి ధర్మారావు | 25 |
| 17. నేటి రచయిత....గేయం...దివాకర్ పేరి | 25 |
| 18. దొమ్మీ....కథ....వేమూరి వేంకటేశ్వరరావు | 27-31 |
| 19. ఆకురాలుకాలము...పద్యకవిత...విస్సావజ్ఝల ప్రభాకర్ | 32 |
| 20. వాణిశ్రీ కవితలు | 32 |
| 21. ఆవాహన...సీరియల్...ముదిగొండ శివప్రసాద్ | 33-37 |
| 22.Answers to 20 Questions..... | 38 |
| 23. అంతా మోహరేరా...పాట....మంత్రవాది శ్రీరామమూర్తి | 38 |


**సంగీత మూర్తిత్రయ దినోత్సవం, మార్చి 16, 96**

వివరాలకు .. 5 వ పేజీ చూడండి.

**ధాత ఉగాది కార్యక్రమం...ఏప్రెల్ 20, 1996**

వివరాలకు ... 15 వ పేజీ చూడండి.


EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Ms. Bharati Bhavaraju, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Dr. K. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Laxminarayana Tangirala.


+++++++++++++++++++++++++++++++++++++++++++


ADVERTISEMENT DONATIONS:
Inside full page: $300, Half Page:$175, Quarter Page: $100 per year. For cover ads please calll the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


**************************************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........TFAS & TJ Committees.

**FROM THE PRESIDENT....** **February 1996**

**Dear Members/Guests:**

Namaste! Plans for Trimurti Day, Ugadi program and Dwaram tour are progressing well. Trimurti day will be held on March 20, 1996 at Conerly Road Middle School, Somerset, NJ 08873 while the Ugadi program will be held on April 20, 1996 at new Brunswick High School, New Brunswick, NJ 08901. We request potential participants for the Ugadi program to contact Mr. Siva Kumar (Trustee*) as early as possible.*

Recently, I met our former President and distinguished member of our community, Dr. Bhavaraju garu, and talked about the future directions of TFAS. he gave me his report card on TFAS, which we are publishing in this issue of Telugu Jyothi ("Where Are We Going?" by Murty P. Bhavaraju). We solicit your helpful suggestions to improve the TFAS grades!

Personally, I see one of the immediate objectives of TFAS is planning a transition of its activities to members of the younger generation. I will be happy to receive your views and suggestions concerning this transition.

**Rama K. Jonnada**
President, TFAS

---

**Correction/Addition**

**We are sorry that the name of Mr. Sathyanarayana Jasti was inadvertently omitted from the list of the elected trustees in the letter from the chairman of the election committee. We apologize for this omission.**
**- TFAS election committee & TJ**

---




# భారతీ వాత్సల్యం

శా//
నీలాకాశము పైటగ ప్పైనలివేణీ! రూపలావణ్య! నీ
నేలన్ పచ్చని వృక్షచేలముల శ్రేణీ సస్యసౌందర్యముల్
మాలల్వేయగ, సూర్యచంద్ర గ్రహముల్ మాణిక్య కోటీరమై
శ్రీలన్‌జిందెడి జీవగడ్డ! జననీ! చిత్రమ్మిదే భారతీ!

మ//
నదులే ప్రేమ ప్రవాహమై, కుసుమముల్ నక్షతముల్ భూషణల్
పదముల్ బాడెను కీర్తిగీతముల నాపక్షి వ్రజమ్ముల్ సదా
చదురై నిల్చెను నాగరాజు, ఘనమే సాగించెనభి షేచనల్
ముదమొందెన్ శతకోటి భారతప్రజా ముమ్మాటికిన్ సత్యమే!

సీ//
నీపదధూళిలో పాపలై జన్మించి
పడిలేచి మెల్లగా నడచినాము
పరమహంస సదృశ బాల్య కాలములోన
ఆలందలహరిలోనాడినాము
అల్లరిపిల్లలై కల్లలే తెలియకను
చల్లగా నీయొడిన సాగినాము
ఒమాతృభూమి నీయుపకారముల ఋణము
దేనినర్పించుచో దీర్చగలము.

తే//గీ//
ఈ శరీరమ్ము యీ చూపులీసువాక్కు
లీప్సితార్థములన్ని నీవిచ్చినావు
సురససాగర సభ్యతాసోయగములు
కడకునీనేలలోననే కలసిపోవు.

సీ//
భాగీరథీకృష్ణ పావన రసధార
అమృతపాన సమానమయ్యెమాకు
శీతల సౌగంధ చిరుగాలి మాలోని
శ్రమ హరించెడి పెద్దశక్తియయ్యె
షడుతుకాల సంచార దృశ్యములెన్నొ
కనులకు శోభలైగానిపించె
పంటపొలములు నిండు పచ్చపచ్చనిచేలు
నీ దివ్యరూపమై నిలిచెముందు.

తే//గీ//
రాత్రి నీ మేను పైసుధలు రాజుగురియు
తిమిరమును పవలుతొలగించు దిశ్యకరుడు
పంచతత్వమ్ములీరీతి భాగ్యమిచ్చి
జనని! నీ ప్రేమకోసమే మనుచునుండె!

సీ//
ప్రాంతమ్ముకొకభాష ప్రాతినిధ్యమునొంద
సాహిత్య మాధురీసంద్రమయ్యె
ఎన్నెన్నొ రూపాలనెంచుకొని దేవుడి
భరత జాతీయుల ప్రక్కనిలిచె
ధనికులు పేదలును మనసులొక్కటిచేసి
మమతానురాగాల మైత్రినిలిపి
భారతీయత చాటి బంగారు భవితకై
బాటలువేయగా భరతమాత!

తే//గీ//
అమ్మ నీ ప్రేమ వాత్సల్యమందజేసి
కన్నబిడ్డల నెల్లపుడు కలసిబ్రతుక,
సిరులు కీర్తియునొంద నాశీస్సులిచ్చి
చల్లగాజూసి రక్షించు తల్లిమమ్ము!

-మాడుగుల భాస్కరశర్మ
Hanumakonda, AP

మీ యింటిపై ఋణాలను తగ్గించవలెనన్నా , మీ వసతిసౌకర్యాలను ఉచితంగా చర్చించదలచుకున్నా

శ్రీ ఎర్రమిల్లి సత్యనారాయణమూర్తిగారిని సంప్రదించండి

*కొత్త నివాసాన్ని కొనదలచుకున్నా, ప్రస్తుత నివాసపు ఋణాలను పొదుపుచేయదలచుకున్నా ఎన్నో ప్రణాళికలనివ్వగలము.*




U.S. MORTGAGE LENDERS

INCORPORATED

**BUYING OR SELLING A HOME ?**
BEFORE YOU PICK UP THE PAPER PICK UP THE PHONE CALL AND ASK FOR

**MURTHY YERRAMILLI**
YOUR COMMUNITY REALTORS AT

**WEICHERT REALTORS ®**

908-297-0200 908-821-7309
908-405-8863 (PAGE 24 HOURS)

**For your residential, commercial and business needs.**

We also offer free market analysis, free pre-qualification and free school reports.

I am a notary public too.

# Home Owners



$ave $50,000 to $100,000

ON YOUR EXISTING HOME LOAN

*Without* **REFINANCING !!!**

FREE INFORMATION AND A FREE COMPUTER MORTGAGE ANALYSIS

908-297-0200 CALL: 908-821-7309
908-405-8863 (PAGE 24 HOURS)

# THE TELUGU FINE ARTS SOCIETY

in cooperation with the

# TELUGU CULTURAL CENTER

cordially invites you to celebrate

# *Sangeeta Murthy Traya Dinotsavam*

(in honor of Sarvasri Thyagaraja, Syama Sastry & Muthuswamy Dikshitar)

## ON SATURDAY, MARCH 16, 1996, AT 8.30 A.M.

**at Conerly Road Middle School**
**Conerly & Drake Roads, Somerset, NJ 08873**
**Public Phone: (908) 246-9392**

*Program*

*8.30 - 9.00 AM - Pooja*
*9.00 - 10.15 AM - Group Singing of Vatapi, Pancharatnams & Swarajathi*
*10.15 - 1.30 PM - Instrumental & Vocal Music by Children & Adults*
*12.00 - 1.00 PM - Working Lunch**
*1.30 - 2.30 PM- Violin Concert*
***Chiranjeevi Arun Ramamurthy***
***Mridangam: Sri Mysore Venkatesh***
*2.30 - 4.00 PM - Instrumental & Vocal Music by Children & Adults*

For Participation please call by March 09, 1996 any one of the following persons. Only one Kriti of the Trinity for not more than 5 minute duration ( for both groups and individuals) should be presented without swaram or alaapana. All children below 8 years to sing first and then we alternate between children and adults. Please give children's ages.

Murty Bhavaraju (201) 334-4586, Ramakrishna Chalikonda (908) 873-3773, Sankara Rao Polepalli (908) 264-7422, Prabha Raghunath (908) 463-0876, Srinivas K. Rao (718) 347-9070, Yesudas Tadepalli (908) 463-8832, Ramakrishna Jonnada (201) 264-1767, Srinivasan Balu (908) 248-8636, Lakshmi Tangirala (908) 254-6430

FOR INFORMATION ON E MAIL---RCHALIKO@NOTES.CC.BELLCORE.COM

* WE WILL BE DISTRIBUTING BLUE AND GREEN ID CARDS TO THE ATTENDEES ON FIRST COME FIRST SERVED BASIS. TO SAVE TIME, LUNCH WILL BE SERVED IN TWO BATCHES BASED ON THE ID CARDS WHILE THE PERFORMANCES ARE GOING ON. YOUR COOPERATION IS VERY WELL APPRECIATED.

**Directions to Conerly Rd. Middle School:**FROM RT.1 N. OR S. TO RT. 18 N.**, 2. NJTP TO EXIT 10 TO RT. 287 N.*, 3. GSP S.TO EXIT 130 TO RT. 1 S. TO RT. 287 N.*, 4. BQE 278 W. TO VERRAZANO-NARROWS TO RT. S. TO 287 N*

***RT 287 N. OR S.** to Rt. 527 S. (Exit 6, Easton Av.) towards New Brunswick. After 5th light right into JFK Blvd before 6th light.**

**RT 18 N.** to George St.,Easton Av. Exit - At light left onto Franklin Blvd. - 1st light right onto Easton Ave., - 2nd light jughandle left on JFK Blvd.**

**RT. 18 S.** to rt. onto Franklin Blvd. - 2nd lgt. Rt. onto Easton Ave.- 2nd lgt. jughandle left to JFK Blvd.**

**RT. 27 N. or S.** turn into Franklin Blvd. towards Somerset Business District. At 3rd light left on Easton Av. - At 2nd light - Jughandle left onto JFK Blvd.**

** On JFK Blvd. Pass 1 light and then left onto Winston Dr. - Right onto Drake Rd. -After ¼ mile find school on the left (Driveway after Conerly Rd.)



# ఓం

బ్రతుకంతకీ దినము
బలే హోయి అయినది అన్నావు
చేతిలో చేయేసి, మగువా
ఆలయాన
ఆ, లయాన, నీ
భావమెరిగిన మనసు బదులుచెప్పిందిలే
బలమైన కౌగిలి, బంధించి నిన్ను
కనుమరుగైన మనుగడ కష్టమన్నావు
మదిలోన దాగియున్న, కనుమరుగెటులవును?
వింత అయినదీ జీవితమన్నావు
కాంత ఎరుగవా? ఎడబాటులోని తీయందనము
మరతువా నను? విరించీ అన్నావు
ఏమరచి నీకు మనసిచ్చితి, ఎటులవును? ఆరీతి
శరధ్ధాతి మలయపవనాల శీతలములో
నీ కౌగిళుల తలపె, నాకు వెచ్చని, శాలువాలు
విశ్వనాథ ఊహించలేదు
కృష్ణశాస్త్రి భావించలేదు
చిట్టిబాబు పలికించలేదు
నీమాటలోని కులుకు

– డా. సి. చిట్టిబాబు

(1994 లో శ్రీ చిట్టిబాబుగారు చికాగోలో శ్రీ శౌంఠి దంపతులు యింట్లో స్వదస్తూరీలో వ్రాసి, తమ గొంతుక విప్పి పాడిన పాట యిది. అందజేసిన శౌంఠివారికి కృతజ్ఞతలు.....కి.ర.)

---

# మిత్రునికి నివాళి

దివ్యసంగీత లోకాన రారాజువే నీవు
నవనవానందసుధల నెలరాజువే నీవు
పిండారబోసితివి సంగీతమును నింపి
కనుమూసినంతలో ఎటకేగినావు?
దూరతీరాలకేగగా తొందరేలా నీకు
మాయమయ్యేవేల? వింతగా మిత్రమా!
దేహోళి దాటగా చెప్పుమా సౌఖ్యమా!
చీకట్లు పోకార్ప సామగానాలు నింపగా
రావోయి ఒకసారిమావందనమ్మందగా!
వింత వింతగ గట్లు త్రెంచుకు
పొరలి పొరిన గాటంపు శోకము
ఎంత బరువయ్యెనో తెలియ
ఎవరవందును ఏమనందును
చెలికాడవా గురుడవా ప్రియతమ!
దివ్యపథముల దేవగానపు వీణ
వాదన జిలుగులిచ్చి మీటినావో
తీగలను మ్రోగగా ప్రతి ఎడదతావులను!
రాగాలు భావాలు గీతాలు తానాలు

కొనగోళ్ళ మీటగా కనుగొనల నవ్వుచు
విశ్వకాంతులు నింపెనే సౌదామినులు మెరిసెనే!
నీవుమీటిన వీణతంత్రులె హృదయపుటముల
తీయతేనియ బరువు డస్సి వెతలు దెల్పి
నీదు స్మృతులను మౌతవెట్టుచు
మ్రోగినవి నీకై భోరుభోరున మిత్రమా!
ముచ్చటల దీర్చగా స్వరమధువు నింపగా
మురిపంపు వీణతో మా వాటికిటువచ్చి
ఎన్ని స్వరముల పంచినావో!
ఎడద లయలో నిల్పినావో!
నీ సామగానమే మిగిలేను మాకింక
నీ 'సామ' రాగమే వెల్గేను ఇలనింక
కొమ్మలో కోయిలలు రాగతనమది మరచెనో
సావాసమెవరోయి నీకులుకు ఎవరోయి?
అవనితలమున దేహధారులు
వెగటుగల్గిరో విసువునిచ్చిరో
మరిలేక అలవాణిపై తమిని
ఏగితివా బ్రహ్మలోకాలకీవు

నాకమ్ము శోకాన ఏకీభవించెలే
కరుడుగట్టెగదోయి నీఎడద నేస్తమా!
అటుల ఒత్తిలి కన్నుమూసితివేల
నయ్యా మిత్రమా! కరుణలేదే కాలమా!
"వాణి నా రాణి" అని నవ్వి
"వీణ నా బాణి" అని పల్కి
వియద్వీథుల పయనమా
విహాయసమ్ముల విహారమా
చెలిమి నెరపిన మిత్రమా
రూపునొందిన సంగీతమా
అందుకొనవే వందనమ్మిది
ప్రాణబంధువ! నేస్తమా!
శ్రీ కళాపూర్ణ, వైణికవిద్వాన్ చిట్టిబాబుగారు
మిగిల్చిన అమూల్యానుభవాలు స్మృతులుగా
మిగిలినవేళలో – వారి నాత్మనంత్రేపయత్నం --

–శౌంఠి శారదాపూర్ణ
Flossmor, IL

### ప్రముఖ వైణిక విద్వాంసుడు

## డా. చల్లపల్లి చిట్టిబాబు

(౧౩.౧౦.౧౯౩౬ - ౦౯.౦౨.౧౯౯౬)

గత నలభైయ్యేళ్ళుగా కర్ణాటక సంగీత రసజ్ఞులనలరారించిన మన వీణ చిట్టిబాబు యికలేరు అని చెప్పడానికే నోరురావడంలేదు. ఆ వార్త వినడానికి చెవులు విప్పుకోవడంలేదు. వీణపై తనకొక ప్రత్యేకబాణీని ప్రవేశపెట్టి భారతంలోనేగాక, యావత్ప్రపంచంలో వినిపించి, అజరామరమైన సంగీత రసపుష్టిని కలిగించిన చిట్టిబాబుగారు ఫిబ్రవరి 9, 1996, హృద్రోగంతో కాలాతీతులైనారు. గతనెలలో తిరువాయూర్‌లో జరిగిన త్యాగరాజసంగీత సభలలో కూడా పాల్గొన్నారు. అక్టోబరు 13, 1936 న కాకినాడలో శ్రీమతి సుందరమ్మ, శ్రీ చల్లపల్లి రంగారావు దంపతులకు జన్మించిన శ్రీ చిట్టిబాబుగారు అయిదుసంవత్సరములకే వీణనేర్చుకోవడం ప్రారంభించి, పన్నెండు సంవత్సరాలవయస్సులోనే మొదటి సంగీతకచ్చేరీనిచ్చి రసజ్ఞుల మెప్పు సంపాదించి, వెనుదిరిగిచూడక, వీణావాదనలో ఒక నూతనాధ్యాయాన్నే సృష్టించారు. 1974లో మొట్టమొదటిసారిగా అమెరికాలో కచ్చేరీనిచ్చినప్పుడు నేనాయన్ని కలుసుకున్నాను. మా యింటికికూడా వచ్చి మా ఆతిథ్యం స్వీకరించారు. తరువాత 1976లో వచ్చినప్పుడు కూడా ఆవిషయం మరచిపోకుండా పేరుపేరునా పలకిరించారు. ఆయన వాత్సల్యం అలాంటిది. ఆయన సతీమణి సుధామయి, అబ్బాయిలు రంగశాయి, రాధాకృష్ణ, సుందర్, ఇద్దరు కోడళ్ళు లక్ష్మి, ఉష, వారందరికీ నాతరపున, తెలుగు కళా సమితి తరఫున, తెలుగు జ్యోతి తరఫున సంతాపం తెలుపుతున్నాను. ----కో.ర.

### *Titles*

| | | |
|---|---|---|
| 1. 1964 | "Vainika Sarvabhouma" | by His Holiness Sankaracharya of Pushpagiri |
| 2. 1967 | "Vainika Sikhamani" | by His Royal Highness Sri Jayachamarajendra Wodeyar, Maharajah of Mysore |
| 3. 1967 | "Veena Gana Praveena" | by Cultural Association of Combatore, Tamil Nadu |
| 4. 1973 | "Kalaimamani" | by Government of Tamil Nadu |
| 5. 1974 | "Vainika Kulaalankara" | by "Sangeetha Kalanidhi" Sri Chembai Vaidiyanatha Bhagavathar |
| 6. 1975 | "Gandharava Kalanidhi" | by Vijaya Sankara Kala Bharathi, Rajahmundry |
| 7. 1976 | "Vainika Samrat" | by Music Dept. of Poughkeepsie, U.S.A. in coordination with Indian Cultural Association of Poughkeepsie |
| 8. 1977 | "Gana Kala Bharathi" | by Bharathi Gana Sabha, Vizag |
| 9. 1977 | "Vainika Kalanidhi" | by Thygaraja Sangeetha Sabha, Coimbatore |
| 10. 1979 | "Vainika Ratna" | by Citizens of Anakapalli |
| 11. 1979 | "Sangeetha Sekhara" | by Bharathiya Vidya Parishat, Tenali |
| 12. 1980 | "Tantri Vilas" | by Sangeeth Peeth, Bombay |
| 13. 1982 | "Gana Kalanidhi" | by Sangeetha Vidwath Sabha, Kakinada |
| 14. 1982 | "Kalaratna" | by Sangeeth Kala Snagam, Bhopal |
| 15. 1982 | "Sangeetha Kala Sagara" | by Visakha Music Academy, Vizag |
| 16. 1982 | "Vainika Vathamsa" | by Sri Thyagaraja Sangeetha Sabha, Ramachandrapuram, E.G. Dist. |
| 17. 1984 | "Veena Nada Saraswathi" | by Sangeetha Sudha, Kakinada |
| 18. 1984 | "Saptha Swara Sundara" | by Dr. B. Rajanikantha Rao under the auspices of Sri Thyagaraja Sangeetha Kala Sanithi, Vijayawada |
| 19. 1985 | "Veenai Isai Vendan" | by "Sangeetha Kalanidhi" Sri Semmaangudi at Madras |
| 20. 1986 | "Nadakkanal" | |
| 21. 1986 | "Rasamahathi" | by Thyagaraja Gana Sabha, Amalapuram |
| 22. 1990 | "Sangeetha Choodamani" | by Sri Krishna Gana Sabha, Madras |
| 23. 1990 | "Sapthagiri Sangeetha Vidwan Mani" | by Thyagaraja Swami Trust, Tirupathi |
| 24. 1990 | "Spirit of Excellence" Award | by Sri Shankar Dayal Sharma (the then vice-president of India) |
| 25. 1991 | "Gandharvakala Bharathi" | by Bharathi Gana Sabha, Amalapuram |
| 26. 1991 | Receipient of "L.V.R. Award" | by Sri L. V. Ramaiaha at Madras |
| 27. 1991 | "Rajiv Award" | by Sri G.K. Moopanar at Madras |
| 28. 1993 | "Swara Raga Sudhakara" | Boston, Massachussettes |
| 29. 1994 | "Sri Kala Purna" | by SAPNA, Chicago, U.S.A. |

# My Friend Chittbabu

The untimely demise of the great Veena Vidwan Sri Chittibabu saddened me very deeply. Please permit me to share my personal association with him very briefly.

Chittibabu was my childhood friend and classmate in Pittapur Raja's High School at Kakinada, Andhra Pradesh. In those days, he was known as Hanumanulu. At the tender age of twelve, he moved to Madras to become a distinguished disciple of Sri Emani Sankara Sastry garu. It was move star Bhanumathi who christened him as CHITTIBABU when he acted in her move Laila Majnu as younger Khais.

Chittibabu rose very rapidly as Veena Vidwan in the Nineteen Fifties. His many performances included National Programs from All India Radio Delhi Station. I vividly remember his Delhi program with his teacher EMANI and three other Veena artists.

I had the good fortune of meeting Chittibabu in New York when he started his U.S tour in 1976 with a concert at Waldorf-Astoria Hotel. I invited him to come to New Jersey and give a concert. We hosted his wonderful concert at Fairleigh-Dickinson University at Madison, NJ. During that tour, I accompanied him to Boston, Poughkeepsie (NY) and Los Angeles. Those were memorable times for me.

Chittibabu made us Andhras feel very proud when he established himself in Madras, capital city of Carnatic Music as the as the best Veena player in the world. We love him and we miss him very much. My condolences to his wife and children.

**Rama K. Jonnada**
Morristown, NJ

### *Medals*

| | | |
|---|---|---|
| 1. | 1967 | Resplendant Gem studded Golden pendant (and chain in the shape of The Royal Emblem by his Royal Highness Jayachamarajendra Wodeyar, Maharajah of Mysore |
| 2. | 1972 | Gold Medal by TTD (for Asthana Vidwan Award) |
| 3. | 1973 | 'Kalaimamani' Gold Medal by Sri M. Karunanidhi, the then Chief Minister of Tamil Nadu |
| 4. | 1977 | Gana Kala Bharathi Gold Medal, Vizag |
| 5. | 1981 | State Artist of Tamil Nadu, Gold Medal by Sri M.G. Ramachandran, the then Chief Minister of Tamil Nadu. |
| 6. | 1982 | 'Sangeetha Kala Saagara' Gold Medal |
| 7. | 1984 | Silver Veena presented by Sangeetha Sudha, Kakinada |
| 8. | 1986 | Golden Crown by Citizens of Amalapuram |
| 9. | 1990 | 'Sapthagiri Sangeetha Vidwan Mani' Gold Medal by Thyagaraja Swami Trust, Tirupathi. |
| 10. | 1990 | 'Sangeetha Choodamani' Gold Medal by Sri Krishna Gana Sabha, Madras. |
| 11. | 1991 | 'Suvarna Ghanta Kankanam' (Gold Bracelet) by Bharathi Gana Sabha, Amalapuram. |

### *Awards and Honors*

| | |
|---|---|
| 1. 1972 | "Asthana Vidwan" - TTD |
| 2. 1981 | "Telugu Velugu" by Govt. of Andhra Pradesh |
| 3. 1981-87 | "State Artist of Tamil Nadu" |
| 4. 1984 | "Kalaprapurna" Honorary Doctorate by Andhra University, Visakhapatnam. |
| 5. 1990 | "Sangeetha Natak Akademi Award" by Sri R. Venkataraman the then President of India. |
| 6. | Presently, Member (Experts Committee), Sri Thyagabrahma Mahotsava Sabha, Thiruvaiyaru. |
| 7. 1993 | "Asthana Vidwan" - Sri Kanchi Kamakoti Peetam |

CONTD. P.9.

# మెఱుపులు - అమెరికాలో భరతనాట్యం

వేమూరి వేంకట రామనాధము, Piscataway, NJ

అమెరికాలో తెలుగు సభలలో మధ్యమధ్య అమర్చబడే భరతనాట్య ప్రదర్శనలు మనం చాలాచూశాం, న్యూజెర్సీలోనే కాదు, న్యూయార్కులోను మిగత ప్రదేశాలలోను కూడా. అందులో కొందఱి నృత్యాలు బాగున్నవనిపిస్తుంది, మఱికొందఱివి అంతగా నచ్చినట్లు ఉండదు. ఈ భిన్నమైన రసానుభూతి మనలో కలగటం ఆయా నర్తకుల ప్రయత్నలోపమా, వారి అభ్యసనలోని తారతమ్యమా, అన్న ప్రశ్న చాలరోజులుగా వేధిస్తున్నది. ఎన్నో దినాలుగా నేర్చుకొని ఎంతో శ్రద్ధతో నృత్యం అలవరచుకొన్న పిల్లలు కూడ కొందఱు కళాత్మకంగా ఆనందం కూర్చలేక పోతున్నారు. ఎందుకని?

వారిఅందము, ముఖము పొందిక, కారణంకాదు. ఇవి సరసంగా ఉంటే నృత్యం మఱింత మనోహరంగా ఉంటుంది, నిజమే. కాని వీటికి మించిన కారణాలు ఉన్నాయి. కాలక్రమేణ ఈ కారణాలు మఱింత బలవత్తరమవుతాయి అని నాభయం. అందువల్ల ఈ సమస్యను కొంత విపులీకరిస్తాను.

ఒక తొలిమాట: ఈ వ్రాత ఒక్క భరతనాట్యానికే చెందదు; కూచిపూడి నృత్యానికి, కథాకలికి కూడ వర్తిస్తుంది. పైగా, ఒక్క అమెరికాకే కాదు, ఇంగ్లండుకు, కెనడాకు, కీనియాకు, అన్ని భారతేతర దేశాలకు వర్తిస్తుంది.

మన నృత్యంలోని ఆత్మ కేవలం అంగవిన్యాసం కాదు. వ్రేళ్ళు, చేతులు, పాదాలు, ముఖము, కంఠము, నడుము, కదల్చడంలో ఎంతో అర్థం ఉన్నది, భరతశాస్త్ర పూర్వకంగా. పుష్పం సూచించటంలో ఒకముద్ర, నెమలిని నిరూపించటానికి మఱొకటి; సూర్యకాంతిని తెల్పటానికి ఇంకొకటి. ఈ విధంగా అన్ని వస్తువులకు, ప్రకృతి పరిస్థితులకు, భావాలకు శాస్త్రీయమైన అంగచలనం వివిధంగా పేర్కొనబడి ఉంది.

ఉదాహరణకు, 'శతకోటి మన్మథాకార' అన్నపదం తీసుకుందాం. ఇది సూచించటానికి ఎన్నో మనోహరమైన రీతులున్నాయి. వ్రేళ్ళను కదలించటంలో , చేతులను ఊపటంలో, ముఖం,కంఠంత్రిప్పడంలో, కనులు విలాసంగా ఆడించడంలో, సౌందర్యం సూచించబడుతుంది. అంతేకాదు 'శతకోటి' మన్మథులు అన్నభావం తెల్పటానికి అమోఘమైన సౌందర్యాన్ని సూచించే ముద్రలు, కరణాలు, ఉన్నాయి. అవిప్రదర్శిస్తేనే ప్రేక్షకులకు కొంతగానైనా ఆ పదంలో అంతర్గతమైన భావం గోచరిస్తుంది.

నేను చేయదలచిన ప్రతిపాదనలో మొదటిది ఏమంటే : నృత్యం చేసేపదం, లేదా చరణం, లేదాపాట తొలుదొల్తగా నర్తకికి అర్థంగావాలి. అది కానంత వఱకు చేతులు, కాళ్ళు అందంగా త్రిప్పటంకన్న అధికమైన రసానుభూతిని పుట్టించలేదు.

ఈ 'అర్థం' చేసికొనటంలోనే ఉంది మొదటి యిబ్బంది. ఇక్కడ పుట్టిపెరిగే పిల్లలకు తెలుగుపాటలు, సంస్కృత పదాలతో కూడినవి, పూర్తిగా అర్థంకావు. ( ఈ వాక్యం వర్తించనివారు నన్ను క్షమించండి.) అయితే అర్థం ఇతరులయొద్ద తెలిసికొనవచ్చునుగదా, ముఖ్యంగా గురువులదగ్గఱ. ఆగురువులకు అర్థం సమగ్రంగా తెలుసుననుకొందాం; వారికి నేర్చుకొనే పిల్లలకు మధ్యగల సంబంధాలనుబట్టి ఈ కష్టం నివారణ అవుతుంది. 'మంది' తో కూడుకొన్న నాట్యబోధనలో అర్థవివరణకు అంతగా అవకాశం ఉండదు. ఇండియాలో, ఆంధ్రదేశంలో అయితే, పిల్లలకు సహజంగానే అర్థమవుతుంది, తల్లిదండ్రులు, గురువులు కూడ సూక్ష్మంగా వివరించగలరు.

కాలక్రమేణ ఈ 'అర్థముకానితనము' వృద్ధి చెందుతుందేకాని, తగ్గదు, తగిన నివారణప్రక్రియలు ఆచరణలో పెడితేతప్ప, ( తెలుగు కళా సమితి వంటి సంస్థలు ఏమయినా చేయగలరేమో ఆలోచించండి.)

రెండవ సమస్య ఏమంటే : కావలసినది కేవలం ప్రతిపదార్థ జ్ఞానం మాత్రమే కాదు. కొంత పరిమితిలో ఇతిహాసజ్ఞానం, భారత సంస్కృతితో సంపర్కం, కావాలి. 'మన్మథనాశకుడు' అన్న పదం శివుని పరంగా వచ్చిందనుకొనండి. కావలసినది కేవలం మన్మథుడిని చంపినవాడు అన్న అర్థమే కాదు, అంతకు మించిన పురాతన కథ తెలిసిఉండాలి. అసలు మన్మథుడెవరు, అతడెంత రూపరి, ఎందుకు శివుని ముందు వ్యూహం పన్నాడు, శివునికి ఎందుకంత కోపం వచ్చింది, అన్న విషయాలు మనసులో ఉండాలి. అప్పుడుకాని ఆ భావం నృత్యంలో సంపూర్ణంగా ప్రదర్శనంకాదు.

మన నృత్యాలు చాలవఱకు ప్రాత కథలను పురస్కరించుకొని, పురాణ వ్యక్తుల చర్యలను విశదీకరించునట్లు ఉంటాయి. ఉదాహరణకు అతి ప్రసిద్ధమైన 'భామనే సత్యభామనే' అనే కూచిపూడి అనే పదం తీసుకొందాం. ఆ మాటలలో అర్థంకానంత క్లిష్టత ఏముంది? కాని, సత్యభామ అన్న పౌరాణిక వ్యక్తిని సరిగా అవగాహనం చేసికొంటే కాని ఆమెగర్వం, సౌందర్యం, సౌందర్యం పెంపొందించిన అహంభావం, కృష్ణుని భార్యలందఱిలో తానే ముద్దుల భార్య అన్న ఆమె నిరంతర-విశ్వాసం, ఇవన్నీ తెలియాలి. భర్త ప్రక్కనిల్చి నరకాసురుని వధించిన దిట్టరిఅని, భర్తను ఇంద్రుడిమీదికి పోరి పారిజాతవృక్షమే పెకలించుకు వచ్చిన పట్టుదలగలదని, తెలియాలి. ఇంత వివరమైన సందర్భం గ్రహించిన పిదప శక్యమయ్యే నృత్యం తీరొకటి-ఉత్కృష్టమైనది-ఏదో 'నేను ఆడదానినే, నాపేరు సత్యభామ' అన్న వాక్యంమాత్రం ప్రకటించే నృత్యం వరుస మఱొకటి. అంతేకాదు, 'భామ' అన్న మాటకు గలధ్వని-అర్థం తెలిసికొనాలి, ఒక్క 'స్త్రీ' అనేకాదు.

పార్వతి నృత్యం మఱొక ఉదాహరణ. మహిషాసుర మర్దన, దక్షయజ్ఞం మొదలైన పౌరాణికగాధలెన్నో కొంతగానయినా తెలియనిదే ఆమెను నిరూపిస్తూ చేసే నృత్యం రసానుభూతిని కలిగించజాలని కేవల-అంగ-చాలనం అవుతుంది.

ఇక్కడే ఉన్నది శీర్షికలోని 'అమెరికాలో' అన్న శబ్దానికి ప్రాధాన్యం. పైన పేర్కొన్న అర్థగ్రహణ మన పిల్లలకు కాలక్రమేణ ఎంతవఱకు సాధ్యమవుతుంది? ఇప్పటికే ఇది లోపించటం మొదలయింది. మన నృత్యం సజీవంగా ఉండవలెనంటే దీనికి కావలసిన వసతులు కల్పించాలి. కేవలం 'వన్,టూ,త్రీ,ఫోర్' లతో భరతనాట్యం రాదు.. ఒక్క నృత్తంలోతప్ప.

నృత్తమంటే కేవలం అవయవ విన్యాసాలతో ఏర్పడిన కళాస్వరూపం. శివతాండవం ఇలాంటివి. తిల్లానాలో చాలభాగం ఇలాంటిది. ఇందులో భావం ఏదీ అభినయించబడదు. అందమైన, శాస్త్రసమ్మతమైన అంగవిన్యాసమే ఇందులో ప్రధానం.

అభినయంతో కలిసిన నృత్తం నృత్యమవుతుంది. సాధారణంగా మనంచూసేది ఎక్కువభాగం నృత్యం. దీనికి పైన చెప్పిన అర్థ సంగ్రహణ, సందర్భ-సంస్కృతీ-గ్రహణ, ముఖ్యం.

నా ఉద్దేశ్యం సరిగా అర్థం చేసికొనండి. నర్తకి భారత భాగవతాలు, శ్రీమద్రామాయణ కల్పవృక్షము, క్షుణ్ణంగా చదవాలనికాదు నాఊహ. అది పెద్దలకే సాధ్యంకాదు. నర్తనలోని కథావస్తువుల సంబంధమైన గాథలు పూర్తిగా అవగాహన చేసికోవాలి అని నా సలహా. ఇందులో గురువులేకాక, తల్లితండ్రులు సాయపడవచ్చు. లేదా చిన్నచిన్న పుస్తకాలు-బహుశా ఇంగ్లీషులో-ప్రచురించవచ్చును. నృత్య కథలకు చెందిన అభ్యసనకై క్లాసులు తె.క.స. వారు నడపవచ్చును. నృత్యంలో పరిపక్వత

సాధించవలెననుకునే సంకల్పంగల పిల్లలు ఈ మాత్రం శ్రమ పడవలసి ఉంటుంది, తాము ఎగిరే గంతులవనుక ఎంత అర్థంఉందో తెలిసికొనటానికి.

మూడవ విషయం. ప్రదర్శనలలో వివిధ వయస్కులను చూస్తూ ఉంటాము. చిన్నప్పుడే నేర్పితే కాళ్ళు చేతులు స్వాధీనంలో ఉంటాయని, కనీసం ఇది మంచి వ్యాయామమని, ఇకకొద్ది రోజులలో హైస్కూలుకు పోయిన తర్వాత ఈ నృత్యానికి కావలసిన సమయం పిల్లలకు ఉండదని, ఎందతో పిన్న వయస్సువారు నృత్యం నేర్చుకొని ప్రదర్శించటం చూస్తున్నాం; వారి నటనలు చూసి ఆనందిస్తున్నాము. వారి కృషి ఎంతో శ్లాఘనీయమయినది. అయితే వారికి పైన పేర్కొన్న అర్థము, సందర్భజ్ఞానముతో పాటు 'అనుభవం' అన్న మఱొక పరికరం లోపిస్తుంది. ఇది వారి తప్పుకాదు; ఎందుకంటే, ఇది రావలెనంటే ఒకటేమార్గం– వయసు పెరగాలి. ప్రణయోన్మత్తతలోని స్త్రీవలె అభినయించ వలెననుకొనండి; 'మధురానగరిలో చల్లనమ్మబోదు' వంటి పదానికి అనుగుణంగా నృత్యం చేయవలెననుకొనండి. పది, పన్నెండు ఏండ్లపిల్ల 'అనుభవించిన' తీరులో అంగసంచలనం కాని, ముఖంలో కళలుగాని, కనులు త్రిప్పుళ్ళుకాని, ప్రదర్శించలేదు. ఇక్కడ 'అనుభవం' అన్నపదం భౌతికంగానని అపార్థం చేసికొనకండి; భావనలో, ఆకళింపులో అని నా ఉద్దేశ్యం. ఆ పాటలోని చరణాలను– 'మాపటివేళకు తప్పక వచ్చెద... పట్టకు, పట్టకు....'–వారు హృదయంగమంగా నిరూపించలేరు. ఇదివారి అశక్తి కాదు, ఇదివారి సహజమైన లోపం. బొమ్మలవలె మనకు ఆనందం కలిగించవచ్చును.

దీనినీతి చిన్నపిల్లలు నృత్యం చేయకూడదనికాదు. చిన్నప్పుడు అభ్యాసం మొదలు పెట్టడం ఎంతోమంచిది. అర్థం, సందర్భం నేర్చుకొనటంతో పాటు, వయసు, రసానుభావం పెరిగినకొలది వారినృత్యం అత్యంత మనోహరంగా పరిణమిస్తుంది, అని నామనవి. ఇది అమెరికాలోని నర్తకులకేకాక, ఇండియాలోని నర్తకులకు కూడ చెందుతుంది.

ఇక నాల్గవ అంశం. ఏ విజ్ఞానంలో గాని, కళలోగాని అభ్యాసం చేసేవారికి, తోడి ప్రముఖులను దర్శించటం, వారి ప్రతిభ–అంశాలను అవగాహనం చేసికొనటం, వారితో సంభాషణలు చేయటం, ఎంతో ఉపయోగకరం. భరతనాట్యం నేర్చుకునే వారికి, ప్రదర్శనలు చేసేవారికి, అందులో ఆరితేరినవారి ప్రదర్శనలు చూసే అవకాశంఉంటే, అది వారి పురోభివృద్ధికి దోహదమవుతుంది. కేవలం అమెరికాలోనే మెలగే నర్తకులకు ఈ వీలు అంతగా ఉండదు. ఏ మూడు నాలుగేళ్ళకొకమారో ఇండియా వెళ్ళినప్పుడు గాని, అక్కడనుండి ఎప్పుడో ఒకసారి ఇక్కడకు ప్రఖ్యాత నర్తకులు వచ్చినప్పుడు గాని, ఇలాంటి అవకాశం కలుగుతుంది. కాని అది స్వల్పమైనది కావచ్చును. వీడియో చూసి ఆకళింపు చేసికొనడం ఒకమార్గం; కాని వ్యక్తులను సజీవంగా చూసే అదృష్టం, అది పోత్సహించే ఉత్సాహం కాని ఉండవు.

ముగింపులో నర్తకులకొక హెచ్చరిక: మీరు చేసే ప్రయత్నాలు ప్రశంసార్హములు, మీకు జోహార్లు. కాని వీలయినంతవఱకు అర్థం, సందర్భం గ్రహించండి, భావం స్థాయిలో అనుభవించ ప్రయత్నించండి, నిష్ణాతలను గమనించి 'సులువులు' నేర్చుకోండి.

ప్రేక్షకులకొక హెచ్చరిక: అమెరికాలో భరతనాట్యం సులభం కాదు మహాశయులారా; అది చేసేవారిని నిర్దయతో విమర్శించక, సహృదయంతో ప్రోత్సహించండి........

## మా క్షమాపణ

అక్టోబరు, నవంబరు 1995 తెలుగు జ్యోతులో శ్రీ బాపుగారి వ్యంగచిత్రాలు తానా సభల ప్రమేయంగానని ప్రచురింపబడ్డాయి. అయితే వాటినాయన ప్రచురించాలని, ఎవరినీ కించపరచాలనీ చిత్రించలేదు. కానీ, కొన్ని పరోక్షసంఘటనల ఫలితంగా అనుమతి లభించిందనుకుని కేవలం వ్యంగ్యరసస్ఫూర్తి కోసమే వాటిని ప్రచురించడం జరిగింది కానీ ఎవరినన్నా, ఏ సంఘాన్నైనా నొప్పించాలనే ఉద్దేశ్యమేలేదు. వీటి ప్రచురణవల్ల ఎవరికైనా మనస్తాపం కలిగినయెడల క్షమాపణ కోరుకొంటున్నాం.

....... కిడాంబి రఘునాథ్, సంపాదకులు.

## Dr. Chittibabu' Achievements (Contd.)

### *Records and Cassettes*

**Abroad**

1. Live recording of the concert given at "The Waldorf Astoria", New York in 1976. He is the first Indian to perform there.
2. One LP record in West Germany given for "Harmonia Mundi" in 1971.
3. One LP record in U.S.S.R. recorded at Moscow in 1987.

**In India: Given a number of LPs and Cassettes.**

1. First to introduce "Musical Portraits" (Thematic Music) only with Veenas, like "Radha Madhavam", "Sivaleela Vilasam" etc.
2. First to have given the magnum opus "Temple Bells" with 50 Veenas.
3. First Vainika to have recorded Westernized tunes on the Veena like "Wedding Bells" and "Serenade" etc.

### *As A Music Director*

**Chitti Babu has scored music for:**

1. D. Jayakanthan's Award winning art Film "Unnai Poi Oruvan" (Tamil)
2. C. Rajagopalachari's (Rajaji) "Dikketra Parvathi" Another Award winning art film directed by Singeetham Srinivasa Rao.
3. "Sri Raghavendra Vaibhavam" (Feature film in Telugu and Kannada)
4. Lent his Veena support through out the entire film in Director Sridhar's Classic "Kalai Kovil".

### *T.V. and Radio Performances (World Wide)*

India, Sri Lanka, Malaysia, Singapore, Hongkong, West Germany, U.S.A., Canada and the then U.S.S.R.

### *"SADHNA"*

Featured in an exclusive episode of the prime-time serial "SADHNA" on the national network of Doordashan. A serial portraying the living legends of Indian Classical Music, sponsored by JK Tyres under the banner of "Anuradha Films" produced by Smt. Anuradha Chaurasia and Sri S. C. Chhiba.

### *Concert Tours Abroad*

1968 Sri Lanka - sponsored tour.
1968 Bulgaria, Yugoslavia and Hungary - sent by Government of India.
1971 West Germany - Invited by the Government The first Indian to get such invitation for "Donaueshlingan Music Festival"
1972 Malaysia and Singapore.
1974 U.S.A. and Canada - sponsored tour.
1976 U.S.A.
1977 Sole Representative of India to the "Asian Festival of Music" held at Hongkong.
1979 London and Paris - sponsored tour.
1982 Australia - sponsored tour.
1987 Muscat and Bharain - sponsored tour.
1987 "Festival of India" in U.S.S.R. - Sent by Government of India.
1993 Invited by Arion Edo Foundation Tokyo, Japan
1993 Singapore.

*With Best Compliments from* **THOGA VISWAM**

# Viswam Financial Services

Financial Strategies for the 90's

✦ **Business** ✦ **Executive**
✦ **Professional** ✦ **Personal**

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

### INSURANCE PRODUCTS

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

### RETIREMENT PLANS

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

### INVESTMENT PRODUCTS

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

### ANNUITIES

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# హైదరాబాదు లేఖ - ఫిబ్రవరి 1996

ఎన్.టి.ఆర్. అస్తమయంతో రాష్ట్రరాజకీయాలలో ఒక మహాధ్యాయం ముగిసింది-ఉద్రేకంగా, ఆందోళనలతో, 96 ప్రవేశించింది. సంక్రాంతి పండుగతో ఎండాకాలం వచ్చినట్లే. మళ్ళీ రోజుకు పదిగంటల కరంటుకోత మొదలైంది. 'హవాలా' కుంభకోణం కేంద్రప్రభుత్వాన్ని కుదిపివేసింది. పి.వి.తో సహా ఎందరో ప్రముఖ రాజకీయవేత్తలు ఇందులో ఇరుక్కున్నారు. కేంద్రమంత్రులు శుక్లా, సింధియా, జక్కర్ రాజీనామాలు చేశారు. అద్వానీ, యశ్వంత్‌సిన్హా (లోక్‌సభకు) రాజీనామా చేశారు. ఎన్.టి.ఆర్. ఆస్తులకోసం, చితాభస్మంకోసం కూడా పోట్లాటలు జరిగాయి. మరికొద్ది వారాలల్లో లోక్‌సభ ఎన్నికలు జరుగబోతున్న సమయంలో భారత రాజకీయరంగం అయోమయస్థితిలో పడింది-ఫిబ్రవరిలో 10 లక్షలమందితో లక్ష్మీపార్వతి విజయవాడలో పెద్ద సదస్సు నిర్వహించింది. ఎన్.టి.ఆర్. స్థానంలో ఆమె కొత్త నాయకురాలిగా ఎన్నుకోబడింది. నంద్యాలలో పి.వి.పై తాము పోటీ అభ్యర్థిని నిలుపుతున్నట్లు ప్రతిపక్షాలు ప్రకటించాయి. పాకిస్థాన్ గూఢచారి సంస్థకు చెందిన విమానం బెంగాల్‌లోని పురూలియా జిల్లాలో ఆయుధాలు జారవిడిచింది. కాశ్మీర్ లోపలికి అక్రమంగా సైన్యాన్ని ప్రవేశపెట్టి హత్యలు చేయిస్తున్నదని వార్తలు వస్తున్నాయి. మద్రాసులో జరిగిన దక్షిణ ఆసియాక్రీడలలో భారత్ అత్యధిక స్వర్ణపతకాలు గెలుచుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో మద్యనిషేధం విఫలమైంది. మద్యం దొరకనివారు కల్లుకుండలకు ఎగబడుతున్నారు. నంబూరు నుండి మహాయోగిని చంద్రికామాత నగరానికి విచ్చేసి భక్తులకు ఆశీస్సులు అందజేశారు. తిరుప్పావై కాలక్షేపాలు చాలాబాగా జరిగాయి. టి.కె.వి. రాఘవన్ గారు నల్లకుంట రామాలయంలో చేసిన ప్రవచనం ఎక్కువ ప్రశంసాపాత్రమయింది. సంజయ్‌కిశోర్ అనే యువకుడు సావిత్రి అభిమాని. ఆ మహానటి ఫోటో ఎగ్జిబిషన్ రవీంద్రభారతిలో ఏర్పాటుచేసి సహృదయుల మన్ననలను అందుకున్నారు. చికాగోలోని జి.ఎల్.ఎన్. రెడ్డి, సరిత గార్ల కుమార్తె శృతి, హైదరాబాదులో ఇచ్చిన నాట్యప్రదర్శన సహృదయుల మెప్పునందుకుంది. చికాగోకు చెందిన నాట్యకళాలయ ఆధ్వర్యాన శ్రీమతి హేమా రాజగోపాలన్, 'శక్తిచక్ర' అనే ప్రదర్శనను జనవరిలో ఇచ్చి రంజింపజేసింది. ఆమె కుమార్తె కృత్తిక కూడ ప్రదర్శనలో పాల్గొనడం విశేషం. శ్రీమతి రాజేశ్వరి సాయినాథ్ వీటిని నిర్వహించారు. హర్యానాలో ఒకస్కూలు వార్షికోత్సవంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 600 మంది ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రంలో నక్సలైట్ల హింసాకాండ తిరిగి విజృంభించింది. లోక్‌సభ ఎన్నికలకు అన్ని రాజకీయ పక్షాలవారు సన్నాహాలు పెద్ద ఎత్తున ప్రారంభించారు. ఏ పార్టీకి మెజారిటీ రాని హంగ్ (త్రిశంకు) పార్లమెంటు ఏర్పడుతుందని రాజకీయ విద్వాంసులు జోస్యం చెపుతున్నారు. తెలుగు చలన చిత్రరంగంలో పెద్దమార్పులు సంభవిస్తున్నాయి. 'రిక్షావోడు' చిత్రం ఫెయిల్ కావడంతో కోడి రామకృష్ణ, క్రాంతి కుమార్, చిరంజీవి - బాగా దెబ్బతిన్నారు. అలాగే 'రాంబంటు' ఫెయిల్ కావడంతో బాపు-రమణలు మరో కళాత్మక చిత్రాన్ని తీయడానికి సాహసించకపోవచ్చు. విజయశాంతికి చిత్రాలులేవు. మంచి చిత్రాలు రావడంలేదు.

న్యూజెర్సికి చెందిన 'అప్పాజోస్యుల-విష్ణుభొట్ల' ఫౌండేషన్ తృతీయ వార్షిక బహుమతి ఈసారి కథానికా రచయిత మధురాంతకం రాజారాంకు విజయవాడలో జరిగిన ఉత్సవంలో ఇచ్చారు. ఆ సందర్భంగా కథానికారచయితల సదస్సు, నాటికల పోటీలు కూడా నిర్వహించారు. భారతదేశంలోని ఓటర్లకు ఫోటోగుర్తింపు కార్డులు ఇచ్చారు. ఇకమీదట ఓటువేయాలంటే ఈకార్డు పోలింగ్‌బూత్‌లో చూపాలి. ఎన్నికలు బహుశ ఏప్రిల్‌లో జరుగుతాయి.

పెద్ద ఎత్తున తొమ్మిదికేంద్రాల నుండి 'వార్త' అనే దినపత్రిక ప్రారంభమైంది. దీని అధిపతులు 'సాంఘి' కంపెనీవారు. తెలుగు విశ్వవిద్యాలయానికి నాయని కృష్ణకుమారి, ఉస్మానియాకు లలిత్‌మథూర్ (తాత్కాలిక) వి.సి.లుగా నియుక్తులైనారు. కిన్నెర సంస్థవారు ఫిలిం అవార్డులు ప్రకటించారు. మోహన్‌బాబు, సౌందర్య, వాణిశ్రీ, ఇత్యాదులు బహుమతులు అందుకున్నారు. అలాగే వంశీ, బర్కిలీ అవార్డులు కూడా ప్రకటించి ప్రతిష్ఠాకరంగా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నట్లు వంశీ సంస్థవారు లోగడ కృష్ణ-విజయనిర్మల, రాజేంద్రప్రసాద్ ప్రభృతులకు అవార్డులు ఇచ్చిన విశాఖపట్టణం ఉత్సవం టి.వి.లో ప్రసారం చేయబడి మన్ననలను అందుకుంది.

మహా విద్వాంసుడు లంకా సీతారామయ్యశాస్త్రి, రేడియో అన్నయ్యగా ప్రసిద్ధిచెందిన ఏడిద కామేశ్వరరావు, అలనాటి హంటర్ క్వీన్ నాడియా, కన్నుమూశారు. మాజీ ఎం.ఎల్.ఏ. శివరావు షెట్కార్ పోయారు. గుమ్మడి, రాజనాల అనారోగ్యం పాలుకావడం విచారకరం. ప్రముఖ అంతర్జాతీయ తెలుగు క్రీడాకారుడు కెల్లీ సుబ్బారావు పోయారు ( ఈయన అట్లాంటా పోటీలలో పాల్గొనవలసింది.) ప్రకాశం అధ్యయనసంస్థ అధిపతి టి. సూర్యనారాయణ మృతి దురదృష్టకరం.

అమెరికాకు చెందిన శ్రీ వేమూరి వేంకట రామనాథంగారికి హైదరాబాదులో ఘనసన్మానం జరిగింది. సంక్రాంతికి హైదరాబాదులో ఆర్.ఎస్.ఎస్. 'విరాట్ హిందూ పదర్శన' ఏర్పాటుచేసింది. రెండు లక్షలమంది పాల్గొన్నారు. యాభైవేలమంది యూనిఫారంలో ప్రదర్శనలు ఇచ్చారు. మాజీ డి.ఐ.జి. శ్రీ టి.ఎన్.రావు, రాజేంద్రసిన్హా ప్రభృతులు హిందూత్వాన్ని గూర్చి ప్రసంగించారు. 'హిందూత్వం' మతంకాదని, ఒక జీవనవిధానమని వివరించారు.

శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు భారీఎత్తున జరిగాయి. జనవరి 10వతేదీ (పుష్య బహుళ పంచమి) శ్రీ కొల్లేగల్ సుబ్రహ్మణ్యం ఈ ఉత్సవాన్ని తమ సంకీర్తనా సమారాధనతో నిర్వహించారు. 'కళారాధన' సంస్థ సంక్రాంతి సంబరాలు పెద్దఎత్తున నిర్వహించింది. నటీమణులు జయంతి, జమున, దైవజ్ఞశర్మ, నేను, ప్రొడ్యూసర్ కిశోర్ ఇంకా ఎందరో మిమిక్రీ కళకారులు ఇందులో పాల్గొన్నారు. వృద్ధ కళాకారుల దయనీయ జీవనంపట్ల జమున ఆవేదన వ్యక్తంచేసి వివిధసంస్థలు వారిని ఆదుకోవాలన్నారు. నేటి చలనచిత్రాలు-వాటికి ప్రైవేటు సంస్థలు అందించే అవార్డుల ప్రమాణాలు పడిపోయాయని ఆమె సభాముఖంగా చెప్పారు. వివరాలు మళ్ళీవ్రాస్తాను. ఇప్పటికి ఇక సెలవు. మళ్ళీ వచ్చేనెలలో కలుద్దాం...-

మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, 2-2-647/132B, Central Excise Colony, Hyderabad 500 013. P: 761 4668.

**చిట్టికవిత 4**

## ఆఫ్టరాల్

'త్రిశంకుస్వర్గసీమను సృజియించితి'నని
విర్రవీగుచున్న విశ్వామిత్ర మౌనీ!
'చెలియతోడ నింపుకున్న
నాదు స్వప్నసీమముందు
'దిగదుడుపు' లెమ్ము, నీదు సృష్టి!

—పి. కుసుమకుమారి
*Hyderabad, AP*

# Arya International Communications Corporation

ARYA COM ™

# Call India 59¢ Per Minute

**24 Hours / 7 Days a Week**

**$ 100 Prepaid Calling Card**

**ANY TIME / ANY DAY**

- *No Switching* • *No Monthly Fee*
- *No Minimum Usage Required*
- *Call From Any Phone To Any Number In INDIA*

Make check for $ 100 payable to **ARYA COMMUNICATIONS** and mail to the address below:

***ARYA INTERNATIONAL COMMUNICATIONS CORP.***

261 Central Avenue, Jersey City, NJ 07307

Tel: (201) 792-9600 • Fax: (201) 792-9659

## 1-800-746-3920

*Wanted: Agents/Distributors*

**MAJOR MERGE OF THE TWO LEADING COMPANIES**

*Mr. SRINIVAS POLAVARAPU*
**PACIFIC CONTRACTS, INC.**
*PARSIPPANY, NEW JERSEY*

&

*Mr. VISHNU DEVNANI*
**INT'L TEL. & COMMUNICATIONS**
*JERSEY CITY, NEW JERSEY*

YOUTH FORUM **TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH** EDITION

Topic: **TREES**

- ***Bharati Kalasapudi*, New Hyde Park, NY**

( Every month 20 questions are being presented here. Answers could found elsewhere in the magazine readers are encouraged to send their own questions and answers. Your cooperation is appreciated. )

1. What are the oldest trees in the world?
2. What and where is the largest tree in the world?
3. What are the smallest trees?
4. How much water wold a large tree need in order to survive?
5. What are the trees that loose their leaves called?
6. How many and what groups can trees be divided into?
7. What is it called when trees make their own food and what dose this process do?
8. What are the six parts of trunk?
9. What dose leaf contain that absorbs energy from the sun light?
10. How do trees in mountains areas help?
11. What is the state of Connecticut?
12. What is the state of Delaware?
13. What is the state of New Jersey?
14. What is the state of New York?
15. What is the state of Pennsylvania?
16. What is the state of Rhode Island?
17. What tree was Buddha said to have been born under?
18. What tree is sacred to the Hindus?
19. What and where is the largest White Oak tree in the U.S.?
20. What and how tall is the tallest tree in the world?

( Answers 38 )





• 22 kt. GOLD SETS

EXCLUSIVELY DESIGNED With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,

• CHAINS, COINS etc.

• PEARLS • CORAL

• JADE • GARNET

• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS

(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432

CALL SHANTA BHAT • 718-591-5154

# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES
## (T.I.P.S)
## EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

ith Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# తెలుగు కళా సమితి - Telugu Fine Arts Society

సమర్పించు presents

ధాత ఉగాది కార్యక్రమము Dhata Ugadi Program

ON SATURDAY, APRIL 20, 1996 AT 5.00 PM

AT NEW BRUNSWICK HIGH SCHOOL, LIVINGSTON AVE.
NEW BRUNSWICK, NJ 08901

Variety Entertainment including dances, children's music play, adults play etc. For info and participation, please call: Dr. Rama K. Jonnada (201) 264-1767, Mr. Raghav Ponnaluri (908) 754-2063, Mr. C. Siva Kumar (908) 417-5921, Mr. Seshu Tatikola (908) 238-1681.

We would like to recognize talented children and young adults who have excelled themselves in the fields of academics, sports, community services etc. Please call Mr. Sathyanarayana Jasti (516) 294-8424 with potential candidates.


తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

**CALL INDIA FOR 59¢ / MIN**

**ANYTIME 24 HRS. / DAY - 7 DAYS / WK.**

| Country | ¢/minute | Country | ¢/minute |
|---|---|---|---|
| Australia | 49 | Japan | 59 |
| Canada | 29 | Singapore | 59 |
| Hong Kong | 59 | UK | 39 |
| Bahamas | 59 | Norway | 59 |
| France | 59 | Switzerland | 59 |

(Minimum Purchase $100 & $5
Processing fee = 170 Minutes to India)

**No** Activation Fees
**No** Added Surcharge
**No** Switching Present Carrier
**No** Monthly Fees
వెంటనే చెంగమ్మ కండ్లు పరీక్ష చేసి ప్రతివర్తితలు ఎలా ఉన్నాయో గమనించేను. ఏమీ కదలిక కనిపించ లేదు. మెదడులో ఉన్న దమ్మిడీ సైజు రెటిక్యులార్ ఏక్టివేటింగ్ సిస్టమ్ దెబ్బ తినుండక పోతే చెంగమ్మ గారి పరిస్థితి ఇంత అన్యాయంగా ఉండదని మనస్సులో ఒక అనుమానం పీడిస్తోంది. మరొక్క పరీక్ష చెయ్యాలి. అందుకని కుడిచేతి బొటన వేలుతోటీ, చూపుడు వేలు తోటీ చెంగమ్మ కను రెప్పలని విడదీసి, ఎడం చేత్తో ఆవిడ బుర్రని అడ్డంగా ఇటూ అటూ తిప్పి చూసేను. ఈ పరీక్షని బొమ్మ కండ్ల ప్రతివర్తిత పరీక్ష అంటారు. బుర్రని కదిపినప్పుడల్లా మన అంతర్కర్ణాలలో ఉన్న సంతులన యంత్రాంగం ఆ కదలికని గ్రహించి, బుర్ర కదులుతునాది సుమా అన్న వార్తని మెదడుకి పంపుతుంది. వెంటనే ఆ కదలికకి ఎదురుగుడుగా మెదడు మన కండ్ల గుడ్లని రెండో పక్కకి తిప్పుతుంది. చిన్న పిల్లలు ఆడుకునే బొమ్మల కండ్లు ఇలాగే తిరుగుతాయి. ఇది ఇలా జరగక పోతే మనకి తల తిరిగినట్లు అవుతుంది. కాని ఈ కార్యక్రమం జరగడానికి కావలసిన వాకేతాలన్నీ మన కూడలి కేంద్రం అయిన రెటిక్యులార్ ఏక్టి వేటింగ్ సిస్టమ్ గుండా వెళ్లాలి. ఈ కేంద్రం దెబ్బ తింటే

బొమ్మ కండ్ల ప్రతివర్తతలు ఉండవు. నేను భయపడ్డంత పనీ అయింది. చెంగమ్మ కండ్లలో ఏ కదలికా లేదు.

నా ముఖం కత్తి వేటుకి నెత్తురు చుక్క లేనట్టు పాలి పోయింది. నా ముఖ కళవళికలని గమనిస్తోన్న చెంగమ్మ చైనా కూతురు ఆత్రుతతో అడుగుతోంది.

"డాక్టర్ మా అమ్మకి పరవా లేదు కదా?"

ఇటువంటి పరిస్థితులలో వైద్యుడు రోగి బంధువులకి ఏమిటి చెప్పవచ్చు ఏమిటి దాచవచ్చు అన్న సమస్యని భారతదేశంలో ఒక లాగ అమెరికాలో మరొకలాగ ఎదుర్కొంటారు.

"మీ అమ్మ పరిస్థితి చాల విషమంగా ఉంది. ప్రాణానికి ....."

వాక్యాన్ని అర్ధాంతరంగా ఆపేసి నర్సుని ఎలుగెత్తి కేకేసేను.

"ఈవిడకి అర్జెంటుగా సీటీ స్కేన్ తీయించాలి. మేడమీదకి పంపు" అంటూ ఒక హుకుం జారీ చేసి, సీటీ స్కేన్ అంటే ఏమిటో చెంగమ్మ కూతురుకి చెప్పి కొంచెం ధైర్యం చెబుదామన్న ప్రయత్నంతో

"చూడమ్మా సీటీ స్కేను అంటే మరేమీ కాదు. అదొక రకం ఎక్సురే అనుకో. ఎక్సురే ఫొటో తీస్తే సాధారణంగా ఒకటో రెండో ఫొటోలు తీస్తారు. సీటీ స్కేను అంటే ఎక్సురే సినిమావే అనుకో. అంటే మీ అమ్మ మెదడుకి ఎక్సురే కిరణాల సహాయంతో బోలెడు ఫొటోలు తీస్తారు. కంప్యూటరు సహాయంతో ఈ ఫొటోలని చదువుతారు. అందుకనే ఈ పద్ధతిని కంప్యూటెడ్ టోమోగ్రఫీ అని గాని లేదా పొడి అక్షరాలతో ముద్దుగా సీటీ అని గాని అంటారు. ఈ రకంగా సినిమా తియ్యడాన్ని సీటీ స్కేను అంటారు. ఇందులోనే మరొక రకం పద్ధతిని కంప్యూటెడ్ ఏక్సియల్ టోమోగ్రఫీ లేదా 'కేట్ స్కేన్' అంటారు. ఈ పద్ధతిలో కంగారు పడవలసినది ఏమీ లేదు" అని ధైర్యం చెపుతూ, ఉండగా అప్పుడే ఎమర్జెన్సీ వార్డులోకి వచ్చిన మరొక కొత్త కేసు చూడడానికి రమ్మనమని పిలుపొచ్చింది.

పెల్లుబికి వస్తూన్న ఏడుపుని ఆపుకుంటూ ఉన్న చెంగమ్మ కూతురినే ఓదార్చనా, ఎమర్జెన్సీ వార్డులోకి కొత్తగా వచ్చిన పేషెంటునే చూసేదా?

కొత్తగా వచ్చిన పేషెంటుకి డెబ్బయి ఏండ్లు ఉంటాయేమో. బాత్రూంలో కాలు జారిందిట. నుదిటిమీద గాయం గట్టిగానే తగిలినట్లుంది. ముఖం అంతా రక్తసిక్తమయి ఉంది. తుంటి ఎముక విరిగిందంటే ప్రాణాపాయం కూడా. పెద్దాయన పరిస్థితి అదుపులోకి వచ్చే సరికి అరగంట పైగా పట్టింది.

మిగిలిన పని ఇంటర్న్‌కి (అమెరికాలో ఇంటర్న్ అంటే మన దేశంలో హవుస్ సర్జన్‌తో సమానం) అప్పగించి, సీటీ స్కేన్ తతంగం ఎంత వరకు వచ్చిందో కనుక్కుందామని మేడమీదనున్న మా ప్రయోగశాలలో పని చేసే సాంకేతిక నిపుణుడు రాబర్ట్‌కి ఫోన్ చేసేను.

"ఇంకా పని పూర్తి కాలేదు. కాని చూసిన బొమ్మలని బట్టి బ్రెయిన్ స్టెమ్ దగ్గర రక్తం చిమ్మినట్లు కనిపిస్తున్నాది. సారీ డాక్టర్, ఈ వేళ చెడ్డ వార్త చెప్ప వలసి వచ్చింది."

"తల్లి చచ్చిపోతున్నాదని కూతురికి చెప్పడం ఎలా? ఆ అమ్మాయికా ఇంగ్లీషు పూర్తిగా అర్థం అవడం లేదు. ఎందుకేనా మంచిది, ఆ సీటీ స్కేన్ బొమ్మలేవో నేనే స్వయంగా చూద్దామని ఎలివేటర్ దగ్గరకి వెళ్లి గోడమీద మీట నొక్కి నిరీక్షిస్తున్నాను. ఎలివేటరు వచ్చింది. నేనూ లోపలికి వెళ్లబోతూ ఉంటే మా విమలమ్మ బయటకి వస్తూ కనబడింది.

"డాక్టర్ రావ్. మిసెస్ చెంగ్‌కి సీటీ స్కేన్ అయిపోయింది. వరండాలోనే వెయిట్ చేస్తున్నాది. డాక్టర్ రావ్, విశేషం ఏమిటి తెలుసా? మిసెస్ చెంగ్‌కి పూర్తిగా మెలుకువ వచ్చేసింది. తల్లి, కూతురు చిలకల్లా మాట్లాడుకుంటున్నారు."

"అసంభవం. చెంగమ్మకి బొమ్మ కండ్లు లేవు. రాబర్ట్‌కి సీటీ స్కేన్ ఫొటోలలో రక్తం కనిపించింది. ఈ పేషెంటుకి మెలుకువ రావడమా? అసంభవం"

"డాక్టర్ రావ్. మీ వైద్య సిద్ధాంతాన్ని నమ్మమంటారా? నా కండ్లని నమ్మమంటారా? మీరే చూడండి" అంటూ చెంగమ్మ పడుక్కున్న పరుపు వేపు చూపించింది.

నా కండ్లని నేనే నమ్మలేక పోయాను. బొమ్మ కండ్ల ప్రతివర్తతలు ఎందుకు కనిపించ లేదు? బ్రెయిన్ స్టెమ్‌లో రక్తపు డాగులు రాబర్ట్‌కి ఎందుకు కనిపించేయి. ఇద్దరమూ పొరపాటు పడ్డామా? ఎవరు ఎక్కడ ఎప్పుడు పప్పులో కాలేసేరా అని పరిపరి విధాల పరుగెడుతూన్న నా మనస్సులోని ఆలోచనా తరంగాలకి అంతరాయం కలిగిస్తూ,

"హార్ట్ ఎటాక్" అంటూ ఒక మధ్య వయస్కుడిని లోపలకి తోసుకొచ్చారు నర్సులు. కదలండి, కదలండి అంటూ పెద్ద నర్సు అందరినీ అదమాయిస్తోంది.

యాంత్రికంగా అంతా హృద్రోగపు ఆసామీ చుట్టూ మూగేం. మనిషికి నలభై ఉంటాయి. శీతల స్వేదంతో ముఖం అంతా చెమ్మగా ఉంది. గబగబా ఇకెజీ తీసి చూసేం. ఇది కచ్చితంగా హార్ట్ ఎటాకే. సందేహం లేదు.

"హార్ట్ ఎటాక్" రావడానికి "స్ట్రోక్" రావడానికి ఉండే కారణాలలో కొంచెం పోలిక లేకపోలేదు. గుండెకాయకి రక్తం మోసుకెళ్లే నాళంలో కదుం కట్టిన రక్తపుగడ్డ అడ్డు పడితే "హార్ట్ ఎటాక్" వస్తుంది. కనుక "హార్ట్ ఎటాక్" అంటే గుండెకి రక్తపు సరఫరా ఆగి పోవడం. మెదడుకి వెళ్లే నాళంలో అడ్డంకి వచ్చి మెదడుకి రక్తపు సరఫరా ఆగి పోతే "బ్రెయిన్ ఎటాక్" అనాలి. కాని "స్ట్రోక్" అంటారు. "హార్ట్ ఎటాక్" ని తెలుగులో గుండె పోటు అంటే, "స్ట్రోక్" ని మెదడు పోటు అనాలి.

కనుక మెదడు పోటు వచ్చిన వారికి ముందుగా చెయ్యవలసిన ప్రథమ చికిత్స ఏమిటంటే కరడు కట్టిన రక్తపు కదుం కరిగేటట్టు చూడడం. దీనికి ప్రత్యేకం మందులు ఉన్నాయి. ఆ మందులని "ఐవీ" ద్వారా ఎక్కించడానికి కావలసిన ఏర్పాట్లు అన్నీ చేయిస్తూ ఉండగా డాక్టర్ రంగనాథన్

డ్యూటీ లోకి రావడం గమనించి, ఈ గుండె పోటు రోగిని అతనికి అప్పగించి, నేను మళ్లా మన చైనా దేశపు చెంగమ్మ "సీటీ స్కేను" బొమ్మలు స్వయంగా చూద్దామని రేడియాలజీ విభాగానికి పరుగెత్తుకుంటూ వెళ్లేను.

ఎక్సురే బొమ్మలని, సీటీ స్కేను బొమ్మలని పరీక్షించే నిపుణుడిని "రేడియాలజిస్టు" అంటారు. చెంగమ్మ సీటీ స్కేను బొమ్మలని రేడియాలజిస్టుకి ఇచ్చి అతని అభిప్రాయం అడిగేను.

ఇలాంటి బొమ్మలని చూడడానికి ఒక గాజు పలక, దాని వెనకాతల దీపం ఉన్న ఏర్పాటు ఉంటుంది. దాంట్లో సీటీ స్కేను బొమ్మలని అమర్చి చూసి చూడగానే,

"ఇది 'సెరిబెల్లార్ హెమరేజి' అనుమానం లేదు. రక్తస్రావం రెండు మూడు సెంటీమీటర్ల మేర వ్యాపించి పోయింది." అన్నాడు.

"సెరిబెల్లారా, డామిట్ కొంప మునిగిందయ్యా" అని ఒక్క సారి కేక వేసినట్లు అరిచి ఒక్క ఉదుటున పెద్ద పెద్ద అంగల వేస్తూ పరుగు లంకించుకున్నాను.

'హెమరేజి' అంటే రక్తస్రావం అని చెప్పేను కదా. ఈ రక్తం ఎక్కడ స్రవించిందో చెప్పడానికి 'హెమరేజి' అన్న మాట కి ముందు ఒక విశేషణం వాడతారు. సెరిబెల్లార్ హెమరేజి అంటే చిన్న మెదడులో రక్త స్రావం. అలా స్రవించిన రక్తం గడ్డకట్టి కదుం లా తయారయినా, వాచినా దాన్ని హెమటోమా అంటారు. మెదడుకీ, మెదడు చుట్టూ ఉండే 'డూరా' అని పిలవబడే పొరకీ మధ్య రక్తం స్రవించి వాచితే అది 'సబ్‌డూరల్ హెమటోమా'. మెదడు లోపల ఎక్కడో వాచితే అది'ఇంట్రా సెరిబ్రల్ హెమటోమా'. అలాగుంటాయి ఈ పేర్లన్నీ.

రక్త స్రావం కాని, కదుం కట్టడం కాని ఎల్లప్పుడు ప్రాణాంతకమయిన ప్రమాదం కాదు. మేథాకాండం లోపల రక్తస్రావం జరిగితే అది యమధర్మ రాజు పాశం. చిన్న మెదడులో రక్తస్రావం జరిగితే అది సత్యవంతుడ తరఫున సావిత్రి వేసిన హస్తం. మిగతా స్ట్రోకులు ఏవీ అంత సులభంగా లొంగవు కానీ, చిన్న మెదడులో రక్తస్రావం జరగడం వల్ల వచ్చిన స్ట్రోకుని మాత్రం శస్త్రచికిత్స చేసి కుదర్చవచ్చు. కాని ఆ కాగల కార్యాన్ని తొందరగా తెమల్చాలి. నిమిషాల మీద శస్త్ర వైద్యం చేసి చిన్న మెదడులోకి స్రవించి కరడు కడుతూన్న రక్తపు ముద్దని అతి త్వరగా తీసెయ్యక పోతే ఆ కరడు మేథాకాండం మీద ఒత్తిడి పెట్టడం మొదలు పెడుతుంది. దానితో ఊపిరి ఆగి పోతుంది. అదీ నా గాభరాకి కారణం. అదే నా పరుగుకి కారణం. ఇప్పటికే కాలహరణం అయి పోయింది.

నా కాలి కంటే బుర్ర ఇంకా జోరుగా పనిచేస్తోంది. ఇప్పటికి పరిస్థితి నిజ స్వరూపం అరటి పండు ఒలిచి పెట్టినట్లు అర్థం అయింది. చెంగమ్మ గారి చిన్న మెదడులో రక్తస్రావం జరిగింది. దాని వల్ల ఆ దగ్గరలోనే ఉన్న మేథాకాండం, ఆ కాండం మీద ఉన్న రెటిక్యులార్ ఏక్టివేటింగ్ సిస్టమ్ గట్టిగా దెబ్బ తినలేదు కాని కొద్దిగా అదిరి పడింది. దాని వల్ల పేషెంటు తాత్కాలికంగా కోమా లోకి వెళ్లిపోయింది. కొద్ది క్షణాలపాటు బొమ్మ కండ్ల ప్రతివర్తితలు ఆగి పోయాయి. ప్రయోగశాలలో రాబర్ట్ చూసినది మేథాకాండం మీదకి చిమ్మబడ్డ రక్తపు డాగులు మాత్రమే. మేథాకాండం లోపల నుండి బయటకు స్రవించిన రక్తం కాదు. ఈ విషయం అర్థం కాక గంట సేపు కాలయాపన జరిగి పోయింది. ఆలస్యం అమృతం విషం అన్న నానుడ ఇక్కడ అక్షరాలా వర్తిస్తుంది.

యంత్రంలా ఆలోచిస్తూన్న నా మెదడులో ఒక్క సారి ఒక ఆలోచన మెరిసింది. మా ఆసుపత్రిలో బ్రెయిన్ సర్జరీకి కావలసిన సదుపాయాలు లేవు. కనుక పేషెంటునీ, పేషెంటు రికార్డుని అతి త్వరగా పెద్దాసుపత్రికి బదిలీ చెయ్యాలి. అందుకని రాబర్ట్ పని చేస్తూన్న లేబు దగ్గర కాలికి మరకట్టు వేసి

"రాబర్ట్, ఆ చెంగమ్మ జబ్బేమిటో అర్థం అయింది. అది సెరిబెల్లార్ హెమరేజి. అర్జంటుగా ఆపరేషన్ చేస్తే కుదిరే రోగం. కనుక ఆ సీటీ స్కేను బొమ్మలని పెద్దాసుపత్రికి ఫేక్సు చెయ్యి" అని నేనరవడం, "అలాగే" అని రాబర్ట్ చెప్పడం మాత్రం నాకు లీలగా గుర్తు ఉందంతే. మరుచటి క్షణంలో చెంగమ్మ పక్క పక్కకి చేరేను. చెంగమ్మ పరిస్థితి ఏమీ బాగు లేదు. పది నిమిషాలు కూతురితో మాట్లాడిందో లేదో మళ్లా మగత కమ్మేసిందిట. ఇలా మెలుకువ వస్తున్నాది. ఇలా మగత కమ్మేస్తున్నాది. నేను వెంటనే పెద్దాసుపత్రిలో నూరో సర్జన్‌కి ఫోను చేసేను. కథనం అంతా చెప్పేను.

"సీటీ స్కేనులు పంపుతున్నానన్నారు కదా. అవి రానివ్వండి, చూద్దాం"

ఈ లోగా చెంగమ్మ కూతురికి విషయం అంతా బోధపరచడానికి వెళ్లేను. ముందు ప్రాణాపాయం అన్నాను. నా మాట నా నోట్లో ఉండగానే చెంగమ్మ చిలకలా కూతురితో కబుర్లు చెప్పింది. ఇప్పుడు, సర్జరీకి మరో ఆసుపత్రికి బదిలీ చెయ్యాలంటే గొల్లపిల్లవాడు, తోడేలు కథలా అవదూ? ఎలాగో ధైర్యం తెచ్చుకొని చెంగమ్మ కూతురికి అంతా పూస గుచ్చినట్లు చెప్పి, కొంచెం ఓపిక పడితే అన్నీ సర్దుకుంటాయని ధైర్యం చెప్పి, సీటీ స్కేనులు ఫేక్సయాయో లేదో చూద్దామని రాబర్ట్ ఆఫీసు వేపు వెళ్లి,

"రాబర్ట్, ఆ సీటీ స్కేను బొమ్మలని పెద్దాసుపత్రికి ఫేక్సు చేసేవా?" అని అడిగేను.

"ఇంకా లేదండి. ఈ వేళ ఫేక్సు మెషీను చాల బిజీగా ఉందండి."

"ఆ బొమ్మలు తక్షణం వెళ్లాలోయ్"

"ఉత్తర క్షణంలో వెళ్లాలంటారా?"

"ఉత్తరం లేదు, దక్షిణా లేదు. పంపవయ్యా మగడా. ఇప్పటికే ఆలస్యం అయిపోయింది."

మరో పది నిమిషాలు పోయిన తర్వాత నూరో సర్జన్‌కి మరోసారి ఫోను చేసేను, సీటీ స్కేను బొమ్మలు అందేయో లేదో కనుక్కుందామని. అందేయిట. చూసిన తర్వాత ఫోను చేస్తానని అన్నాడు. ఏదో పెద్ద గుర్రం పళ్లు తోముతూ ఉండ ఉంటాడు. మహానుభావా ఇక్కడ మా ప్రాణాలు పోతున్నాయి, కొంచెం తెమల్చవయ్యా అని మరోసారి బతిమాలి, చెయ్యగలిగేది ఇంకేమీ లేక కాలు కాలిన పిల్లిలా రెండు నిమిషాలు ఇటూ

అటూ తిరిగి, అంబులెన్సు సిబ్బందిని తయారుగా ఉండమని హెచ్చరించి, మళ్లీ టెలిఫోను మోగుతుందేమోనని ఫోను పక్కనే కూర్చున్నాను. చెంగమ్మ మగతలోకి వెళ్లిపోతోంది. టెలిఫోను ఎప్పటికీ మోగక పోయేసరికి ఇంక ఉండబట్టలేక నేనే మూడో సారి నూరో సర్జన్‌కి ఫోను చేసేను.

"క్షమించాలి. మిమ్మల్ని వేధించుకుని తినక తప్పడం లేదు. నా పేషెంటు జారి పోతోందేమో నని అనుమానంగా ఉంది......"

"పంపండి, చూస్తాం"

అని ముక్తసరిగా రెండు మాటలు మాట్లాడి ఫోను పెట్టేసేడు సర్జను. ఏం మరో రెండు మాటలు మాట్లేడితే ఏమయినా అరిగి పోతాడా. ఫోను పెట్టేసిన తర్వాత కోపంగా "థేంక్సు" అన్నాను.

నిమిషాల మీద చెంగమ్మని పెద్ద ఆసుపత్రికి బదిలీచేసేము.

వైద్యవృత్తిలో ఉన్న మేము పేషెంట్ల ఎడల అభిమానం, ఆప్యాయత పెంచుకో కూడదు. తామరాకు మీద నీటిబొట్టులా ఉండాలి. నిజమే. కాని మొదట్లో నా వల్ల జరిగిన ఆలస్యానికి ప్రాయశ్చిత్తం ఏదీ. ఆ చెంగ్ చైనా దేశీయురాలు, నేను భారతీయుణ్ణి. ఏదో కాకతాళీయంగా ఈ అమెరికాలో, ఈ ఆసుపత్రిలో కలుసుకోవడం తటస్థించింది. ఆమె ఎలా పోతే నాకెందుకు. మరో కేసు, మరో పేషెంటు అని నేను ఊరుకోవాలి గాని, ఈ ఆరాటం ఏమిటి? నేనిలా తర్జనభర్జనలు పడుతూ ఉంటే,

"తుపాకి దెబ్బ, ట్రామా, ట్రామా"

అని నర్సులు పరుగులు తీస్తూ ఉంటే నా జీవితపు నాటకంలో మరో అంకం మొదలయింది.

కాని చెంగమ్మ నా మనస్సును వీడ పోలేదు. వారం గిర్రున తిరిగి పోయింది. మరో కేసు. మరో సందర్భం. అదే నూరో సర్జన్‌తో మాట్లాడవలసిన పనొచ్చింది. ఉండబట్ట లేక అడిగేను.

"వారం రోజుల క్రితం పంపిన మిసెస్ చెంగ్ కేసు ఏమయింది"

అటు నుండి సమాధానం రాలేదు. నా గుండె ఝుల్లు మంది.

"అదే, ఆ సెరిబెల్లార్ బ్లీడింగ్‌తో ...." దుర్వార్త ఎక్కడ విన వలసి వస్తుందో అని మనస్సు పీకుతున్నా అడగకుండా ఉండలేక అడిగేను.

"ఓ, ఆవిడా. నిక్షేపంలా ఉంది. మీరు రోగ నిర్ణయం అంత బాగా చేసి పంపబట్టి, ఆవిడ బతికింది. కొంచెం కాళ్లీడుస్తూ నడుస్తున్నాది. అది కూడ తగ్గి మామూలు మనిషవుతుంది"

"నా నాయనే" అని నాలో నేనే ఆ నూరో సర్జన్‌ని మెచ్చుకుంటున్నానో లేదో, డాక్టర్ రావ్, ఎమర్జెన్సీ అన్న పిలుపుతో ఈ లోకంలో వచ్చి పడ్డాను.

(టోనీ డేహేర్ రాసిన కథ 'ది టిక్ అఫ్ టైమ్' ఆధారంగా)


## HEART AND HAND FOR THE HANDICAPPED

P.O.BOX 520230, FLUSHING, N.Y. 11352

***25 Years of Dedicated Service to Less-Able Children***

Started by 5 dedicated Indian housewives in 1971, Heart and Hand for the Handicapped (HHH) has served thousands of disabled children all over in India and in U.S.A. in past 24 years.

**Some Institution in A.P. funded by HHH:**

Vegesna Padmavathi School - Hyderabad.
Smt. Merla Ramamma Memorial School - Gannavaram.
Eye & Polio Hospital - Vuyyuru.
Eye Foundation of America - Kothuru, Kakinada.
Sweekar, Secunderabad.

**Special Medical Projects Conducted by HHH:**

VISION SCREENING AND TREATMENT PROGRAM - 20,000 children
PROJECT POLIO SURGERY - 550 children
Details of individual projects and institutions will be highlighted in future issues.

**THANK YOU ...for LENDING A HAND.**

Come join us for our **Silver Jubilee Celebration!**

Become a Patron/Donor/Sponsor.

For information, please call:

Dama Venkaiah (718)762-7173 Ganga Mukkavilli (212)684-2727 Sobha Podila (718)591-6577

The above public service message was sponsored by Sri Dama Venkaiah.

# ఆకురాలుకాలము

విస్సావజ్ఝల ప్రభాకర్, Long Island City, NY

తే॥ బ్రతికియుండుట మరి నాల్గుదినములైన
వింతవింతైన శోభల వెల్లివిరిసి
తాము తరియించి కనులకు విందుజేసి
జన్మ సార్థక్యసిద్ధిని బొందినటుల

తే॥ ఆకురాలుకాలము దరిజేరినంత
చిత్రమగు వర్ణములగొనె బత్రములను
రంగు వస్త్రాల గాన్కగ జెట్టుతల్లి
వెడలు నపుడిచ్చె బత్రపుత్రికలకనగ

తే॥ తల్లియిచ్చెడు రంగులు నచ్చలేదొ
యడిగినట్టి రంగులు మరి యీయలేదొ
గంటుమొగముతో నాకులు గినిసినటుల
బరిఢవిల్లె జేగురురంగు కొన్నిచోట్ల

తే॥ తమ హరితమెవ్వరో హరించిరనియెంచి
పత్రభామినుల్ క్రోధంబు నొందెనేమొ
రోషవదనలై కెంపులు జిమ్మెననగ
వివిధయెఱుపులు యగుపించె నచటయచట

తే॥ రాలిపోనుండ మరికొన్ని దినములకును
నిజము మరచి భ్రాంతిని బ్రతుకదగదనుచు
చింతలేని వైరాగ్యము బొందెననగ
పత్రములుగొన్ని పింగళ వదనలాయె

తే॥ తల్లినొదలిపోవు యవస్థ దలచుకొనుచు
కఠినసత్యము నోపని జీవులవలె
దిగులు బాధయు మదిలోన గదలెనేమొ
తీవ్రనీలములాయె పత్రములుగొన్ని

తే॥ బ్రతుకుయన్నది మూన్నాళ్ళముచ్చటైన
జరుగుదానికి వగచుచు బ్రతుకనేల
బ్రతుకుయనగ దీయని యనుభూతి గాదె
యన్న సత్యము జగతికి జెప్పినటుల

తే॥ ఆకుపచ్చదనము లేని బాధలేక
రాలిపోవుదమన్నట్టి చింతలేక
కష్టమెఱుగని యానందజీవివోలె
పచ్చగ పచ్చగ వెలిగె పత్రములుగొన్ని

తే॥ పట్టుదల వదలని ధైర్యశాలివలెనొ
మొండితనమును మానని మూర్ఖువలెనొ
పరమ పిసినారితనమున్న లోభివలెనొ
హరితమును వీడకుండె పత్రములుగొన్ని

తే॥ గడువుమీఱి తారాడు వారివలెగాక
క్రొత్తవారికిజోటిచ్చి గౌరవముగ
నడ్డు దొలగెడు నిజమైన పెద్దవోలె
గొన్ని యాకులూదాన హుందాను దెలిపె

తే॥ పుట్టినది మొదలుగొని యీనాటివరకు
తామొనర్చిన పనులకు దృప్తిజెంది
ధన్యజీవన భావన బొందెననగ
మురిసె బండు బచ్చలిని బత్రములుగొన్ని

మరికొద్ది కాలమునకు:

తే॥ కష్టసుఖముల యనుభవ భేదమున్న
హెచ్చుతగ్గుల తేడాలు యెన్నియున్న
కాలధర్మమునకు యెల్లరొకటెయనగ
రాలిపడియుండె యాకులు నేలమీద

తే॥ బ్రతికినన్నాళ్ళు భావము లెన్నియున్న
రాలిన పిదప నవియెల్ల యేమియౌనొ
ఎరుగరెవ్వరు జగతిని యింతవరకు
మిగిలినట్టి వారలకున్న దిగులుతప్ప

తే॥ చేదు గతమునకు వగచి కోలుకొనుచు
తీయదనమును బ్రతుకున దిరిగిపొందు
తరుణమాశించి చూచెడు జీవులవలె
యాకురాలిన చెట్లట వేచియుండె.

(ఆకురాలుకాలము = Fall Season;
జేగురురంగు = Reddish Brown;
పింగళ వర్ణము = Faded Yellow/Yellow with black tinge; తీవ్రనీలము = Dark Blue; పచ్చ పచ్చ = Bright Yellow;
ఊదా = Violet; పండు బచ్చలి = Purple;
ఎఱుపు = Red)

## వాణిశ్రీ కవితలు

(ప్రముఖ చలనచిత్ర అభినేత్రి
వాణిశ్రీగారి స్వీయకవితలు
'తెలుగుజ్యోతి'కి ప్రత్యేకం)

13

జీవితమంతా వెతుకులాట
దేనికోసమో పాకులాట
ఉన్నదానితో యాతన
లేనిదానికై తపన.

14

"ఈ సూర్యోదయం
కుంకుమపువ్వులావుంది."
అనుకుంటాడు భావుకుడు
"ఈ సూర్యోదయం
చేపలు పట్టేసమయం"
అనుకుంటాడు శ్రామికుడు

15

సదిలో సప్తవర్ణాలతో
ఎగిరిన చేపను చూసి
స్పందిస్తాడు మాన్యుడు
"దీనిని పులుసు పెట్టివండుకుంటే
భలేగావుంటుంది"
అనుకుంటాడు సామాన్యుడు

16

"కళారంగ"మనే రైలు ఎక్కినవాడు
ఎప్పుడో ఒకప్పుడు
తమ స్టేషనువస్తే దిగిపోయి
తర్వాతివారికి చోటివ్వక తప్పదు.

– వాణిశ్రీ

**Madras, India**

# ఆవాహన (సీరియల్)(గతసంచిక తరువాయి)

ముదిగొండ శివప్రసాద్

## 3

మాధవరావు ఇంటికి వచ్చాక కోలుకున్నాడు.

మామూలుగా ఉద్యోగానికి పోతున్నాడు.

అయితే ఇతడు పూర్వపు మాధవరావు కాదు.

వెనుకటి ఉత్సాహంలేదు, హుషారు లేదు.

ఎప్పుడూ ఏదో ఆలోచిస్తున్నాడు.

దేన్నో శూన్యంలో వెతుకుతున్నాడు.

వీలు చిక్కినప్పుడల్లా వేయిస్థంభాల గుడిలో శిథిలమంటపం దగ్గర కూర్చుంటున్నాడు.

రామచంద్రరావు ఒకనాడు గుడి దగ్గరకు వెళ్ళి ఒంటరిగా ఆలయాన్నంతా పరిశీలించాడు.

శిథిల మంటపం వద్ద నుండి దక్షిణపు దిక్కున వున్న బజార్లకు మధ్యగల గోడపడిపోయిన మాట నిజమే కాని, ఒక స్త్రీ గోడ దూకి పోగలిగేటంత సౌకర్యంగా మాత్రంలేదు.

చిన్న పిల్లలయితే గెంతవచ్చు పైనుండి.

అక్కడవున్న స్త్రీలను పరిశీలించాడు.

అంతా మామూలు కుటుంబీకులు. మాధవరావు వర్ణించిన అపూర్వ సౌందర్యం కన్పడలేదు.

"దీనిని మోహరివాడ అనేనా అంటారు?" అని అడిగాడు రాం.

"మోహరివాడా? ఆ పేరేమిటో మాకు తెలియదు" అన్నారు అక్కడివాళ్ళు.

"పోనీ ఈ పేరుగల గల్లీ ఈ పక్కన ఎక్కడైనా వుందా?"

"లేదండీ" అన్నారు.

రామచంద్రరావు మళ్ళీ ఇంటికి వచ్చాడు.

మాధవరావుకు ఏదైనా భ్రమకలిగిందా?

లేక మాధవ్ చూసింది ఏదైనా పిశాచమా?

ఈ రెండు అంశాలలోనూ ఏదీ నిర్ధారించుకోలేక పోయాడు.

మాధవ్ ఆమెతో మాట్లాడినప్పుడు ఆమెకొన్ని పదాలు వాడింది.

'అమ్మగారి సేవకురాలిని' అన్నది.

ఎవరీ అమ్మగారు??

'మోహరివాడ' అన్నది. ఎక్కడిదిది?

'మందరకు వెళ్ళావా?' అని అడిగింది.

ఏమిటీ మందర?

'సోమూ' అన్నది మాధవ్‌ను.

ఎందుకలా అన్నది??

రాం తన స్టడీ రూంలోకి పోయి వరంగల్లుకు సంబంధించిన చరిత్రలు తీశాడు.

ఆదిరాజు వీరభద్రరావుగారి 'ప్రాచీన ఆంధ్రనగరములు' లో వరంగల్లుమీద ఒక అధ్యాయం వుంది. ప్రతాపరెడ్డి 'సాంఘిక చరిత్ర'లో కాకతీయుల వేషభూషాదుల వర్ణనలు వున్నాయి. డాక్టర్ మారేమండ రామారావుగారి పరిశోధన వుంది. అంబడి సుబ్బారావుచెట్టిగారి 'కాకతీయులనాటి సాంఘిక చరిత్ర' తీశాడు. ఇవికాక క్రీడాభిరామం మళ్ళీ చదివాడు.

అవసరమైన అంశాలన్నీ నోట్స్ వ్రాసుకున్నాడు.

"ఏమిటండీ? పరీక్షకు పోయేపిల్లవాడిలా చదువుతున్నారు?" అన్నది కాత్యాయని.

కాత్యాయనికి మాధవ్ తనతో చెప్పిన విషయం చెప్పాడు రాం.

కాత్యాయని నివ్వెరపోయింది.

"అయితే ఆ స్త్రీ ఎవరంటారు?"

"అదే తెలియటం లేదు. ఒకటి మాత్రం నిజం - మాధవరావు చూచిన స్త్రీ నిజమైన స్త్రీ మాత్రం కాదు".

"అంటే?"

"ఆమె నీలాంటి, లక్ష్మిలాంటి మనిషి కాదు. ఆమె దయ్యమో, దయ్యంలాంటిదేదో అయివుండాలి. అదీ ఇప్పటి నా అభిప్రాయం". అన్నాడు రాం.

"మొన్న గుళ్లో వచ్చినట్లు మాధవరావుకు ఏదయినా భ్రమ వచ్చి వుండవచ్చుగా?" అని కాత్యాయని ప్రశ్నించింది.

"నేనూ అలాగే అనుకున్నాను మొదట. కాని చరిత్ర పరిశోధించిన తరువాత మాధవరావు భ్రమపడలేదనీ అతనితో ఒక దయ్యం మాట్లాడిందనీ నిర్ధారించుకోవలసి వచ్చింది. 'నేను అమ్మగారి సేవకురాలిని' అన్నది ఆ స్త్రీ.

ఈ మాటకు అర్థం ఏమిటో తెలియలేదు. పోతే మోహరివాడలో వుంటున్నాని చెప్పింది ఆమె. ఈ మోహరివాడ కాకతీయులనాడు హనుమకొండలో ఒక బజారుకు పేరు. అలాగే ఇంకో మోహరివాడ మొన్న మనం ఖిల్లా చూచామే, ఆ కోటలో వుంది.

అలాగే మందర అనే పేరు కూడా కాకతీయుల నాటిదే. అదో చిన్న గ్రామం. అక్కడ కాకతీయ గణపతి దేవుడు ఒక శైవమఠాన్ని స్థాపించాడు. దానిని గోళకీ మఠం అంటారు. ఇప్పుడు మనవాళ్ళు దానిని "గొల్లక్క గుడి" అంటున్నారు.

ఈ ఆధారాలను బట్టి మాధవరావు భ్రమపడలేదనీ, అతనికొక పురాతనమైన పిశాచం కనిపించిందనీ నేను వూహిస్తున్నాను.

ఆ పిశాచం అతనికెందుకు కనిపించింది?

అలాగే ఇంకా ఎవరికయినా కనిపించిందా??

దీనిని గుర్చి మరికొంత పరిశోధన చేయాలి నేను" అన్నాడు రామచంద్ర.

"నా కేమిటో భయంగా వుందండీ!" అన్నది కాత్యాయని.

"ఛ! భయమేమిటి? ఇరవయ్యో శతాబ్దపు ఉత్తరార్థంలో రాకెట్ యుగంలో జీవిస్తున్నాం మనం. మనమే భయపడితే ఎట్లా? నాకు దయ్యాల మీద విశ్వాసం లేదు. కాని ఇదేమిటో తేల్చుకునే వరకూ మనశ్శాంతి వుండదు కదా!" అన్నాడు రాం.

కాత్యాయనికి మాత్రం తీవ్రంగా భయం పట్టుకుంది.

"మనకు తెలియకుండానే మనమేదో చిక్కుల్లో పడబోతున్నామేమో!" అన్నది కాత్యాయని.

రామచంద్రరావు మళ్ళీ ఆమెకు ధైర్యం చెప్పాడు.

"మాధవరావుకు ఒక కష్టం వచ్చింది. ఎప్పుడైనా కష్టాలలోనే స్నేహితులు కావాలి కాని, సుఖాలలో కాదు కదా! పైగా ఇదేమిటో తెలుసుకోవాలన్న కోరిక నాలోనూ తీవ్రంగా బయలుదేరింది. అందుకనన్నా దీని అంతు నేను చూడక తప్పదు" అన్నాడు రాం.

"మాధవరావు భద్రకాళి గుళ్ళో ఎందుకు పడిపోయాడు?" అన్నది కాత్యాయని.

"అదే తెలియడం లేదు. నా ఊహే నిజమయితే అతడు కేవలం భక్తి పారవశ్యంతో పడిపోలేదు. వేయి స్తంభాల గుడిలో దయ్యాన్ని చూడడానికీ, 'భద్రకాళి' గుడిలో పడిపోవడానికి మధ్య ఏదో సంబంధం వుండాలి".

"అంటే...?"

"అంటే ఏమిటో నాకెలా తెలుస్తుంది? అదేమిటో మనం కష్టపడైనా తెలుసుకోవాలి!" అన్నాడు రామచంద్ర.

"ఇదుగో చూడు! నీ నోట్లో నువ్వు గింజ నానదు. అనవసరంగా ఓ టముకు కట్టుకొని కిషన్‌పురా మొత్తం చాటింపు వెయ్యకు ఈ సంగతి. అసహ్యంగా వుంటుంది".

"బాగుంది. నేనేం పసిపిల్ల ననుకున్నారా..."

"అంతకన్నా అన్యాయం. అందుకే చెపుతున్నాను. చివరకు లక్ష్మితో కూడా ఏమీ అనకు. సమయం వచ్చినప్పుడు చెపితే చెప్పవచ్చు".

కాత్యాయని 'సరే' అన్నది.

రామచంద్ర ఈ విషయాలు ఎవరితోనూ చెప్పకూడదని కాత్యాయనిచేత చేతిలో చేయి వేయించుకున్నాడు.

కాత్యాయని ప్రమాణం చేసింది.

అక్కడి నుండి రామచంద్రరావు తన పరిశోధన మళ్ళీ ప్రారంభించాడు.

"అరే, మాధవ్! నీవు ప్రతిరోజూ సాయంత్రం ఐదు గంటలకు వెళ్ళి శిథిల మంటపంలో కూర్చో. రాత్రి పొద్దు పోయేవరకూ ఉండి తిరిగిరా. ఇలా క్రమం తప్పకుండా చెయ్యి ఏమవుతుందో చూద్దాం!" అన్నాడు రాం.

మాధవరావు అందుకు సంతోషంగా అంగీకరించాడు. రోజూ ఆఫీసు వదలగానే చౌరస్తాలో కాఫీ తాగి వెళ్ళి శిథిల మంటపంలో కూర్చోవడం మొదలు పెట్టాడు. బాగా పొద్దు పోయేదాకా కూర్చొని ఎనిమిదీ, తొమ్మిదీ దాటాక తిరిగి ఇంటికి రాగాసాగాడు.

ఇలా కొన్నాళ్ళు గడిచింది.

రోజూ రాం, మాధవను "ఏమన్నా కనిపించిందా?" అని అడిగేవాడు.

"ఏమీ కనిపించలేదు" అని మాధవ్ చెప్పేవాడు.

కొద్ది రోజులైనాక మాధవరావులో విసుగు, నిరాశ కనిపించాయి.

అయితే రామచంద్రరావు మాత్రం మొండిపట్టు పట్టి, "క్రమం తప్పక వెళ్ళుతూ వుండు. మనకేదైనా కొత్త ఆధారం దొరకవచ్చు" అన్నాడు.

రాం మాట కాదనలేక, ఆ సుందరిని మరచిపోలేక మాధవ్ రోజూ సాయంత్రం ఐదు నుండి తొమ్మిది దాకా అలాగే ఒంటరిగా చీకట్లో శిథిల మంటపంలో గడపసాగాడు.

ప్రతిరోజూ ఇలాగే సాగుతున్నది.

ఒకనాడు సాయంత్రం మాధవరావు మామూలుగానే మంటపంలోకి పోయాడు.

విరిగిన ఒక రాతి స్తంభం మీద కూర్చున్నాడు.

చీకటి పడింది. చంద్రోదయమైంది.

ఆలయానికి వచ్చిన టూరిస్టులంతా వెళ్ళడంతో గుడి నిర్మానుష్యంగా వుంది.

పూజారి వున్నాడో, వెళ్ళాడో తెలియదు.

మాధవ్ చీకట్లో శిథిల శిల్పాలను చూస్తూ, అలాగే కూర్చున్నాడు. చంద్రకిరణాలు మంటపం పైనుండి క్రిందికి సన్నగా జారుతున్నాయి.

ఇంతలో ఎవరో కిలకిలా నవ్వినట్లు అనిపించింది. మాధవరావు ఉలిక్కిపడి చూశాడు.

మళ్ళీ నవ్వు!

అదే నవ్వు! అదే స్వరం!

మాధవరావు మంటపమంతా ఇటూ అటూ తిరిగాడు. సన్నగా నవ్వు, ఆ తర్వాత చిన్న ఏడుపూ వినిపించింది.

"ఎవరు? ఎవరానవ్వుతున్నది?" మాధవరావు ప్రతి స్తంభం చాటుకూ వెళ్ళి వెతికాడు. ఎవరూ కనిపించలేదు.

"ఎక్కడ - ఎక్కడున్నారండీ? ఎక్కడ నుంచి నవ్వుతున్నారు?"

నవ్వు మాత్రం విన్పడింది మళ్ళీ.

ఏమీ కనిపించలేదు.

మాధవరావు పిచ్చెక్కినట్లు మళ్ళీ అటూ ఇటూ తిరిగాడు. కొంచెం సేపుండి నవ్వు ఆగిపోయింది.

మళ్ళీ నిశ్శబ్దం -

మాధవరావు ఎనిమిది దాకా కూర్చున్నాడు.

తొమ్మిదిదాకా కూర్చున్నాడు.

పది గంటలవరకూ కూర్చున్నాడు.

ఊహూ! ఏమీ ప్రయోజనం కన్పించలేదు. తర్వాత లేచి ఇంటికి వెళ్ళాడు.

మర్నాడు ఉదయం రామచంద్రరావుతో ఈ విషయం చెప్పాడు.

రామచంద్ర తీవ్రంగా ఆలోచించాడు.

అతడికీ ఏమీ అంతు చిక్కలేదు.

"సరే! తొందరపడటం దేనికి? ఇవ్వాళ కూడా చూద్దాం. వెళ్ళు ఐదు గంటలకు" అన్నాడు రాం.

మాధవరావు ఆఫీసుకు వెళ్ళాడు.

ఐదుగంటలు కాగానే కాఫీ తాగి, నడుచుకుంటూ వేయి స్తంభాల గుడికి బయలుదేరాడు.

లోపలికి వెళ్ళి శిథిల మంటపంలో కూర్చున్నాడు.

సూర్యాస్తమయం జరిగింది.

ఇటు సూర్యాస్తమయమూ, అటు చంద్రోదయమూ ఒకేసారి జరిగాయి.

ఆనాడు పూర్ణిమ.

రాజహంసలాగా ఠీవిగా చంద్రబింబం నీలాకాశంలో ప్రయాణం మొదలు పెట్టింది తూర్పునుండి.

శిథిలమంటపంలో ఎక్కడా చీకటి లేదు.

చంద్రుని వెలుగుతో మంటపమంతా మొగలిపూల పుప్పొడి చల్లినట్లుగా వుంది.

ఇంతలో ఏదో ప్రత్యేకమైన కాంతి మంటపంలో మాధవరావుకు కనిపించింది.

మాధవరావు పూర్వంవలె నిర్లక్ష్యంగా లేడు.

మంటపంలో జరిగే ప్రతిమార్పు, ప్రతిక్షణం వేయికళ్ళతో శ్రద్ధగా పరిశీలిస్తున్నాడు.

ఓ మెరుపు మెరిసినట్లు -

ఓ చంద్రుడు మంటపంలో వెలిసినట్లు -

ఒక్కసారి ఏదో ధగ ధగ...

చూస్తుండగానే ఆ వెలుగు ఒక స్త్రీగా మారింది.

మాధవరావు పరిశీలించాడు.

ఆమెయే!

అదే రూపం, అదే సొగసు!!

అవే రత్నాలంకారాలు, అదే చీర హొయలు!!!

ఆమె మాధవరావును చూచి నవ్వింది.

ఎదురుగావున్న రాతిస్తంభం చివర కూర్చున్నది.

ఆమె కాళ్ళు మంటపం కింద వున్న ఒక పద్మాకారపు శిల్పాన్ని తాకుతున్నాయి.

"ఎంతసేపయింది వచ్చి?" అని ప్రశ్నించింది.

"ఇప్పుడే కొద్దిసేపయింది" అన్నాడు మాధవ్.

"కోటకు వెళ్ళావా?"

"..............."

"అమ్మగారు కనిపించారా?"

"ఏ అమ్మగారు?"

"ఎందరు అమ్మగార్లు వున్నారు సోమూ నీకు" అన్నది ఆమె చిరుకోపంతో.

మాధవరావు మాట్లాడలేదు.

కేవలం ఆమెను పరవశంతో చూస్తున్నాడు.

ఏమి అందమిది! ఏమి కాంతి!!

"సోమూ! నీవు మారిపోయావు" అన్నదామె.

"ఏమో - నాకు తెలియదు".

"ముఖ్యంగా మందర పోయిన దగ్గరనుండి నన్ను పూర్తిగా మరిచిపోయావు. లేకుంటే నన్ను చూడకుండా ఒక్క క్షణమైనా ఉండగలవా నీవు?"

మాధవరావు ఆమె కళ్ళల్లోకే చూస్తున్నాడు.

ఆమె మాధవ్‌ను తన కళ్ళతోనే తాగేస్తున్నది.

"మోటుపల్లి రేవులో భూతిలకము, శ్రీవన్నియ, వాయు మేఘము సరిపట్టులు కొత్తగా దిగాయని చెప్పావు. మైలార దేవుని తిరునాళ్ళనాటికి త్రిసరములు నాకు సిద్ధమవుతాయన్నావు. చేతిలో చేయి వేసి "అమ్మగారు ఇచ్చే పదివేల నిష్కాలలో ఐదువేలు తాటంకాలకూ, త్రిసరాలకూ ఖర్చుపెడతానన్నావు, ఎన్ని మాటలు చెప్పావు? ఎన్ని ఆశలు రేపావు? సోమూ! ఎందుకిలా అసత్యాలు చెప్పావు?? నేను నీకేమి అన్యాయం చేశాను?"

మాధవరావు దిగ్భ్రాంతుడయి వింటున్నాడు.

"ఇలా రా!" దగ్గరకు పిలిచిందామె.

మాధవరావు ఆమె దగ్గరకు పోయాడు.

మాధవరావు రెండు భుజాలమీద రెండు చేతులు వేసింది.

మాధవరావుకు బరువు తగల లేదు.

సన్నని తన మేలి ముసుగు జార్చి, మాధవ్ రెండు చేతులనూ తన బుగ్గలకు ఆనించుకున్నది.

మాధవ్‌కు ఆమె బుగ్గలు అందీ అందకుండా వున్నాయి.

మాధవ్ ఒడిలో తలబెట్టింది.

"చెప్పు సోమూ! నీవు మల్యాల గుండయ్యకు చెప్పి ఆయన ద్వారా అమ్మగారిని ఒప్పించు. నేను చామకాంబగారికి చెబుతాను. సోమూ! నీవు లేనిదే నేనిక జీవించలేను సోమూ - నన్ను వదిలిపెట్టి వెళ్ళకు".

ఆమె కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

మాధవరావు మంచు ముద్ద అయినాడు.

"ఈ దీప కంభం మీద ప్రమాణం చెయ్యి. నన్ను వదిలి వెళ్ళననీ, నీ ఉద్యోగం మానివేసి అయినా సరే, నాతోనే ఉంటానని".

మాధవరావు ఆమె చేతిలో చేయి వేశాడు.

చేయి అందీ అందకుండా వుంది!

చేతికి రత్నపుటుంగరాలు, రవ్వల గాజులూ, ధగ ధగ మెరుస్తున్నాయి.

గోరింటాకుతో అందంగా అలంకరించబడ్డ ఆమె కుడిచేయి అరుణిమ, వెన్నెలలో స్పష్టంగా కనబడుతూ, దాసాని పువ్వులా మెరుస్తున్నది.

ఆమె తన్మయత్వంతో మాధవరావును రెండుచేతులా చుట్టి వేసింది.

మాధవరావు పరవశం చెందాడు.

లౌకిక చైతన్యాన్ని కోల్పోయాడు.

తన్మయావస్థలో ఆమె పైకి వంగాడు.

అలాగే స్పృహ తప్పిపడిపోయాడు.

అలా కొంతసేపు గడిచింది.

"సాబ్! నిద్రపోతున్నారా సాబ్?" అబ్దుల్లా లాంతరుతో వచ్చి మాధవ్‌ను లేపాడు.

మాధవ్‌కు చైతన్యం వచ్చింది.

లేచి చూచాడు.

రాత్రి పదిగంటలయింది.

ఎదురుగా లాంతరు పట్టుకొని అబ్దుల్లా నిలబడి వున్నాడు.

"సాబ్! తమరు ఈ చీకట్లో కూర్చోకండిసార్! రాత్రిళ్ళు దయ్యాలుంటాయి, పాములు, తేళ్ళూ వుంటాయి. కావాలంటే శివాలయంలో కూర్చోండి సార్. లేదా హాయిగా నంది దగ్గర కూర్చొని చంద్రుణ్ణి చూడండి. ఇక్కడ ప్రమాదం సార్".

మాధవరావు చుట్టూ చూచాడు.

ఏమీలేదు.

ఆమె లేదు.

కనీసం ఆమె వచ్చిపోయిన జాడలైనా లేవు.

ఆమె తన నడుమును రెండుచేతులతో పట్టినపుడు తనకేదో దివ్యగంధం పూసినట్లు అనిపించింది.

ఆమె తన ఒడిలో తలపెట్టుకొని పడుకున్నపుడు అపూర్వ సుగంధం ఏదో వ్యాపించింది.

ఇప్పుడా వాసనలూ లేవు.

కాంతులూ లేవు.

మాధవరావు లేచి మంటపమంతా వెదికాడు.

గోడకు అవతలా ఇవతలా మళ్ళీ చూచాడు. చేత్తో ప్రతి శిల్పాన్నీతాకి చూచాడు.

"ఏమిటి సార్ చూస్తున్నారు? శిల్పాలనా సార్ -వెన్నెలలో అవి ఇంకా అందంగా వుంటాయిసార్. ఇప్పుడిట్లావుంది కాని, గుడి మొత్తం బాగా వుండి వుంటే, ఓహ్! తాజమహల్ దీనిముందు ఎందుకాగుతుంది సార్!"

మాధవరావు మంటపం నుండి ఇవతలకి వచ్చాడు. అబ్దుల్లా గేటుదాకా గౌరవంగా సాగనంపాడు.

మాధవ్ ఇంటికిచేరేసరికి లక్ష్మి ఆదుర్దాతో "ఇదేమిండీ - ఇంత పొద్దుపోయింది? వరంగల్‌లో ఏదైనా సినిమాకు వెళ్ళారా?" అని అడిగింది.

మాధవ్ ఇదీ అదీ అనలేదు - శరీరాన్ని మంచంపై చేరవేశాడు. సొమ్మసిల్లినట్టు పడిపోయాడు.

# 4

"అన్నయ్యా! ఆయన రాత్రినుంచీ మన లోకంలోనే లేరు. తెల్లవార్లూ కలవరిస్తూనే వున్నారు. ఏమిటో త్రిసరాలట - తాటంకాలంట - మల్యాల గుండయ్యతో చెపుతాడట - నాకింక ఉద్యోగం వద్దు - నీ దగ్గరే వుంటాను - అని కలవరిస్తున్నారు నిద్రలో. నాకేమిటోభయంగా వుంది" అని చెప్పింది లక్ష్మి కన్నీళ్ళు పెట్టుకొని.

రామచంద్రరావు తానే చౌరస్తాకు రావాలను కుంటున్నాడు. ఈలోపలే లక్ష్మి వస్తుందని ఊహించలేదు.

"మరేమీ భయం లేదు - నేను వస్తున్నాను పదమ్మా" అని ముందు కాత్యాయినిని తోడిచ్చి లక్ష్మిని పంపేశాడు. వెంటనే తన స్టడీరూంలోకి పోయి చరిత్ర తీశాడు.

ఎవరీ మల్యాల గుండయ్య??

ఏమిటీ తాటంకాలూ, త్రిసరాలు??

ఇవి కల్పిత పదాలా? లేక ఏమైనా అర్థంవుందా??

కాకతీయుల చరిత్ర తీశాడు.

రెండు నిమిషాలలోనే మల్యాల గుండయ్య చరిత్రలో దొరికాడు. మల్యాల గుండయ్య దండాధిపతుడు. రుద్రమ దేవికి కుడి భుజంగా వుండేవాడు. రాజకీయ వ్యూహరచన మొత్తం గుండయ్య ద్వారానే అమలు జరుగుతూ వుండేది. రుద్రమదేవికి జన్నగదేవసాహిణి అనే మంత్రి వుండేవాడు. త్రిపురాంతక దేవుడనే మరో మంత్రి వుండేవాడు. గన్నారెడ్డి అనే ఒక సేనానాయకుడు వుండేవాడు. వీరందరి మీదా మల్యాల గుండయ్య అధికారి.

త్రిసరము, తాటంకము అనేవి రెండూ కాకతీయుల నాటి రెండు ఆభరణ విశేషాలు. చాలా ఖరీదైనవి. గొప్ప గొప్ప ధనవంతులు, నాట్యగత్తెలు, వేశ్యలు మాత్రమే వాటిని చేయించుకో గలిగేవారు.

వాటిలో కెంపులూ, వజ్రాలు పొదిగేవారు. వాటి ప్రసక్తి క్రీడాభిరామంవంటి కాకతీయుల సమకాలీన గ్రంథాలలో వుంది.

రాం ఇంటికి తాళంవేసి బయలుదేరాడు. పి.జి. సెంటర్ తెలుగు శాఖలో పనిచేస్తున్న ఆనందరావు, చౌరస్తాలో కూరలు కొనుక్కొనే నిమిత్తం నడుచుకుంటూ వస్తున్నాడు.

రాం ఆయనను పలకరించాడు.

"తాటంకము అంటే ఏమిటండీ?" అని ప్రశ్నించాడు.

"తాటంకము అంటే, తాటాకుతో చేసిన ఒక ఆభరణం. తాటాకును గుండ్రంగా కత్తిరించి అంటించుకునేవారు మొదట. తర్వాత తాటాకును కత్తిరించి అంటిస్తే ఏ ఆకారం వస్తుందో, ఆ ఆకారంలో బంగారంతో దిద్దులుచేసి అందులో ముత్యాలో, రత్నాలో, రవ్వలో పొదిగి చెవులకు ధరించేవారు" అని వివరించాడు అనందరావు.

"ఆనందరావుగారూ! నాకు తెలుగులో ఏమైనా సందేహాలు వస్తే మీరు తీర్చాలి సుమండీ" అన్నాడు రాం నవ్వుతూ.

"తప్పకుండా, అదీ అడగాలా? కాని, మీరేదో తమాషాకు అట్లన్నారు కాని మీ పాండిత్యమేమి తక్కువా?"

పరస్పర ప్రశంసలు ముగిశాయి.

ఇద్దరూ లష్కర్ బజారుదాటి ముందుకు నడుస్తున్నారు.

రాం దయ్యాల గురించి ఆనందరావును అడిగాడు.

"ఇది చాలా విచిత్రమైన టాపిక్. ఇదమిద్ధంగా తేల్చి చెప్పలేము. నా మటుకు నాకు దయ్యాలు ఉన్నాయనే నమ్మకం" అన్నాడు ఆనందరావు.

"రావుగారూ! ఒక దయ్యం కాకతీయులనాటిది వుంటుందనుకోండి. అది ఏ భాష మాట్లాడుతుంది?" అని ప్రశ్నించాడు రాం.

ఆనందరావు కొంచెం ఆలోచించి, "దయ్యాలకు మనకంటే ఎక్కువ శక్తులుంటాయి. అందుకని అవి, ఏ భాష కావాలంటే ఆ భాష నేర్చుకుంటాయి. అలా నేర్చుకోలేదనుకోండి - అప్పుడా దయ్యం కాకతీయులనాటి భాషనే మాట్లాడుతుంది" అన్నాడు ఆనందరావు.

"ఆ! అదీ సంగతి. కాకతీయుల వ్యావహారికానికి మన వ్యావహారికానికీ ఏమిటి బేధం?"

"ఇప్పుడు శిలాశాసనాల్లో కనిపించేది వ్యావహారికం కాకపోవచ్చు. ఏ పండితుడో వ్రాసి ఇచ్చిన గ్రాంథిక భాషను ఎవడో శాసనం మీద చెక్కుతాడు. ఆ చెక్కినప్పుడు కొన్ని తప్పులు కూడా దొర్లవచ్చు. అయితే కాకతీయులనాడు మాట్లాడే భాష ఎలా వుంటుందో మనకు తెలియదు. కాకుంటే ఇలా వుంటుందని మనం ఊహించడానికి ఏవో కొన్ని ఆధారాలున్నాయి".

"ఆనందరావుగారూ! నాకు మీతో కొంచెం పనిబడింది. రేపో ఎప్పుడో వస్తాను".

"తప్పకుండా రండి. నేనెక్కడికీ వెళ్ళను" అన్నాడు ఆనందరావు.

చౌరస్తా వచ్చింది.

"నేనిక్కడ కూరలూ, వస్తువులూ కొనుక్కొని హసన్‌పర్తి బస్సులో తిరిగి వెళ్తాను" అన్నాడు ఆనందరావు.

రాం ఏనుగుల గడ్డకు పోయాడు.

మాధవ్ ముఖం కడుక్కొని కాఫీ తాగుతున్నాడు.

"ఏరా! ఎట్లావుంది ఒంట్లో?" అని అడిగాడు రాం.

"ఏమిటో నీరసంగా వుందిరా. అయినా లక్ష్మి హడావుడిగా మీ యింటికి వస్తుందని నాకు తెలియదు. చౌరస్తాకు వెళ్తుంటే కూరగాయలకనుకున్నాను".

లక్ష్మి రాంకు కాఫీ యిచ్చింది.

తాగాడు.

లక్ష్మి, కాత్యాయని వంటగదిలో కూర్చొని మాట్లాడుతున్నారు.

"అరేయ్! అట్లా పైకి పోదాం పద" రాం పిలిచాడు. మాధవ్ లేచి మేడమెట్లు ఎక్కాడు.

రాం వెంబడించాడు.

ఇద్దరూ డాబాపైన ఆరుబయట కూర్చున్నారు.

"ఏరా? రాత్రి ఏం జరిగింది?" అని అడిగాడు రాం.

అలా అడిగేసరికి మాధవ్ వణికిపోయాడు.

గొంతు గాద్గదికమైంది.

"అరే రాం! ఆమె లేనిదే నేనిక బతకలేనురా" అన్నాడు కన్నీళ్ళు పెట్టుకొంటూ.

"ఏమె?"

"అదే... ఆలయంలో సుందరి!"

"రాత్రి ఆమె కన్పడిందా?"

"ఆఁ! ఎన్నో విషయాలు మాట్లాడింది".

"చెప్పు, చెప్పు... ఏమన్నదో?"

మాధవ్ రాత్రి జరిగిందంతా వివరంగా చెప్పాడు.

రాం జాగ్రత్తగా విన్నాడు.

దీనితో రామచంద్రరావుకు కొన్ని సందేహాలు తీరిపోయాయి.

ఇప్పటి వరకూ లక్ష్మి చెప్పిన మాటల మీద కొన్ని అనుమానాలుండేవి.

మల్యాలగుండయ్య, తాటంకము, త్రిసరము మొదలైన పదాలు మాధవ్ చదివిన ఏ పుస్తకంలోనైనా వచ్చి వుండవచ్చు, వాటిని రాత్రి కలవరించి వుండవచ్చునని అనుకొన్నాడు రాం మొదట.

ఇప్పుడా అనుమానం తీరిపోయింది.

ఆ పదాలేవీ మాధవ్‌కు పరిచయంలేవు.

అన్నీ ఆమె వాడినవే!!

అంతేకాదు, ఆమె మొదటిసారి మాధవ్‌కు కన్పడిన రోజు వైశాఖ శుద్ధ పూర్ణిమ.

ఆ రోజు పూర్ణిమ కాబట్టి, వెళ్ళాలని మాధవ్ వెళ్ళలేదు.

మాధవ్ గుడికి వెళ్ళాడు.

కాకతాళీయంగా ఆనాడు పూర్ణిమ అయింది.

ఆ రోజు రాత్రి ఆమె కన్పించింది.

తర్వాత మళ్ళీ కనిపించలేదు.

మళ్ళీ కన్పించింది.

నిన్న రాత్రి జేష్టశుద్ధ పూర్ణిమ.

పూర్ణిమనాడు చంద్రోదయం తర్వాత కొద్దిఘడియలకు ఆమె వస్తున్నది. ఎంతసేపు వుంటున్నదో మరి! మళ్ళీ వెళ్ళిపోతున్నది.

దయ్యమైతే అమావాస్యనాడు రావాలి.

పూర్ణిమనాడు వస్తుందా??

అంటే... ఈమె దయ్యం కాదా? దేవతా??

లేక మనిషే ఎవరైనా ఇలా వస్తున్నదా??

"అరే మాధవ్! ఆమెను నీవు తాకావా?"

"ఆఁ, తాకాను"

"తాకితే ఎలా వుంది?"

"అదే చెప్పలేను. కలలో ఎవరినైనా తాకుతామే అలావుంది".

"ఆమె శరీరం నీకు తగిలిందా?"

"తగిలిందనీ చెప్పలేను. తగలలేదనీ చెప్పలేను" రాం అయోమయంగా చూశాడు మాధవ్ వంక.

"సరే కాని, ఇంకో ముఖ్య విషయం చెప్పు. ఆమె నీతో 'మందర నుండి ఎప్పుడు వచ్చారు?' అన్నది కదూ?"

"ఔను. ఇప్పుడు కాదు క్రితం సారి అన్నది ఆమాట."

"సరేలే! ఆమే ఆ మాటే అన్నదా?"

"ఆఁ! ఆ మాటే అన్నది".

"మాధవ్! నావైపు చూడు. నా ప్రశ్న జాగ్రత్తగా విను. ఆమె 'మందర నుంచి ఎప్పుడు వచ్చారు?' అనే అక్షరాలే అన్నదా లేక వేరే వ్యావహారికం మాట్లాడిందా?.."

"ఓహో అదా! అవునురా, ఈ విషయం నీతో చెప్పాలనుకుంటున్నాను. ఆమె మాట్లాడే భాష మనం మాట్లాడే భాషకాదు. కొంత భేదం వుంది. 'మందర నుండి ఎన్నడు వచ్చినరు?' అన్నది.

'వచ్చినరు' అంటే 'వచ్చారు' అని అర్థం చేసుకున్నాను. మనం హైదరాబాదులో ఉర్దూవాళ్ళు తెలుగు మాట్లాడుతుంటే అర్థం చేసుకోవడంలేదూ అలాగే నేనీమె, మాటలను అర్థం చేసుకుంటున్నాను. అలాగే, నా మాటలూ ఆమె నా మాటలూ ఆమె వెంటనే అర్థం చేసుకోవడం లేదు. కొంచెం ఆగి ఆగి ఆలోచించి అర్థం చేసుకుంటున్నది."

రాం ముఖం వికసించింది.

అతని మనస్సులో వున్న పెద్ద సందేహం తీరిపోయింది.

"అరే మాధవ్! ఆమె మాటల్లో నీకు కన్పడిన విశేషాలు చెపుతావా?"

"అంటే?"

"అంటే మనం మాట్లాడినట్లుగాకాక వేరే రకంగా వున్న శబ్దాలు"

"ఓహో అదా! " అని మాధవ్ ఆలోచించి జ్ఞాపకం చేసుకోవడానికి ప్రయత్నించాడు.

"రాం! వాక్యం చివరి క్రియారూపాలు మారుతున్నాయిరా! వరంగల్‌లో 'వచ్చిండు' అంటారు. కోస్తాలో 'వచ్చాడు' అంటారు. రాయల సీమలో 'వచ్చినాడు' అంటారుకదా! ఈమె 'వచ్చినవు' అంటున్నది. 'ఎప్పుడు వచ్చావు' అనడానికి 'ఎన్నడు వచ్చినవు' అని అడిగింది.

"ఆఁ-ఆఁ! ఇంకా చెప్పు మాధవ్?" రాం ఉత్సాహంగా అడిగాడు.

"ఇంకా, వాడు అనడానికి 'వాండు' అన్నది. 'నీవు మారిపోయావు' అనడానికి 'నీవు మారిన పగిది వాలెవున్న' వన్నది. 'ఈ దీపకంబము మీద ప్రమాణము చేయవా?' అన్నది. ఇంకా ఏవో చాలా చాలా అన్నది".

రాం మాధవ్‌ను కౌగిలించుకున్నాడు.

"ఏమిటి?" మాధవ్అడిగాడు.

"మాధవ్! నాకు చాలా చాలా కొత్త విషయాలు తెలిశాయి!"

"అంటే?"

"అంటే ఏమిటో ఒకసారి పరిశీలించిగాని చెప్పలేను".

"మీ పరిశీలనలూ, పరిశోధనాలూ నాకు తెలియదు. కాని, రాం! నేనామెను వదిలి జీవించలేను. నాకామె కావాలి!"

"అరేయ్ మాధవ్! ఈ మాటలు లక్ష్మివింటే ఏమనుకుంటుంది?"

"రాం! నన్నలా భయపెట్టి చిత్రవధ చెయ్యకు. నేనామెను చూడకుండా ఉండలేనురా!"

"నిజమే కావచ్చు! కాని ఆమె మళ్ళీ ఇప్పట్లో నీకు కనిపించదు నా ఊహనిజమైతే!" అన్నాడు రాం.

"ఎప్పుడు కనిపిస్తుంది?"

"మళ్ళీ వచ్చే పూర్ణిమనాడు చంద్రోదయం అయిన తర్వాత కన్పిస్తుంది. అదీ కొద్ది నిమిషాలు మాత్రం!"

"ఎందువల్ల?"

"ఎందువల్లనో నేను చెప్పలేను. అది తెలిస్తే ఇంక కథేముంది? అది తెలుసుకోవాలనే నా ప్రయత్నం".

"మొన్న నవ్వినట్లు ఏవో శబ్దాలు వచ్చినట్లు అనిపించింది".

"ఔను. అది చతుర్దశినాడు కదా! అదీ చంద్రోదయం అయిన తర్వాత. అంటే శుక్ల చతుర్దశినాడు చంద్రోదయం తర్వాత ఆమె అలికిడి ప్రారంభమవుతున్నది. పూర్ణిమనాడు కన్పడుతున్నది. ఇలాగే ఇక ముందు కూడా జరుగుతుందా - లేదా? అన్నది చూడాలి. పూర్ణిమనాడు ఆ సమయంలో ఆమె నీకే కన్పడుతుందా? నాకు కూడా కన్పడుతుందా?

ఆమె ఎక్కడినుండి వస్తున్నది??

ఎక్కడికి వెళ్తున్నది??

ఆమె నిన్ను 'సోమా' అని ఎందుకు పిలుస్తున్నది??

ఆమె ఏదో 'అమ్మగారని' అంటున్నదే ఆ అమ్మగారెవరు?? రుద్రమదేవి కావచ్చా??

మాధవ్ పరిస్థితి వెనుకటికంటే ఇంకా అయోమయంగా వుంది.

"కాకుంటే రోజు రోజుకూ కొత్త కొత్త విషయాలేమిటో వస్తున్నాయి. వాటి ఆధారంగా మనమీ రహస్యాన్ని శోధించాలి".

"అదంతా నాకు తెలియదు. నాకామె కావాలి!"

"మాధవ్! నీవు పసివాడివి కావు. పిల్లవాడు ఆకాశం మీది చంద్రుణ్ణి తెచ్చివ్వమన్నట్లుంది నీ సంగతి. ఆమె మనిషో, దయ్యమో ఇంకా పూర్తిగా తేలలేదు. ఆమె ఎందుకు వస్తున్నదో ఎందుకు పోతున్నదో తెలియడంలేదు. నీకో సంసారం వుంది. భార్యా బిడ్డలున్నారు. ఉద్యోగం వుంది. సమాజంలో స్టేటస్ వుంది. అట్లాంటిది ఏ గాలి దయ్యాన్నో చూచి 'నాకామె కావాలంటే' ఎవరైనా నీకు పిచ్చెక్కిందనుకుంటారు".

"అనుకోనీ! నాకు ఎటు తిరిగీ పిచ్చెక్కింది. నాకింక ఉద్యోగం వద్దు, సంసారం వద్దు, నాకామెయే కావాలి!".

రాం భయపడ్డాడు. మాధవరావుకు ఏదైనా గాలిసోకిందా??

'ఆ దయ్యం స్పర్శతో వీడి మనసు చలించలేదుకదా?' అనుకున్నాడు.

'హాయిగా హైదరాబాదులో బతికేవాడికి ఏం ఖర్మ వచ్చి పడింది? ఎందుకీ పాడు ట్రాన్స్‌ఫర్ అయింది వీడికి?' అని బాధపడ్డాడు, మాధవ్ వంక చూశాడు.

మాధవ్ చూపులు మామూలుగా లేవు.

చంచలంగా వున్నాయి.

శూన్యంలో దేనినో వెతుకుతున్నాయి.

"సరే! ఇంక కిందికి పోదాంపద. మళ్ళీ ఆఫీసు వేళ అవుతుంది" అన్నాడు రాం.

"నాకాఫీసు వద్దు, ఉద్యోగం వద్దు, నేనిక ఏ పనీ చేయలేను. నాకామె కావాలి" అన్నాడు మాధవ్ దృఢంగా.

రాం ఆందోళన పడ్డాడు.

కొంచెంసేపు ఆలోచించి "ఆమె నీదయ్యేటట్లుచేస్తాను. కాని నీవు నా మాట వినాలి" అన్నాడు.

"వింటానురా! నీవు ఏం చేయమన్నా చేస్తాను" అన్నాడు మాధవ్.

"అయితే ఆఫీసుకు పోయి మామూలుగా నీ పని చేసుకుంటూవుండు. ఆమె ఇలా వచ్చిపోవడం కాకుండా శాశ్వతంగా నీకు దక్కేటట్లుచేస్తాను".

"రాం! నిజంగా చేస్తావా?" మాధవ్ జాలిగా అడిగాడు.

"ప్రమాణ పూర్తిగా చెబుతున్నాను. ఈ సమస్యకు త్వరలో నేను శాశ్వత పరిష్కారం సాధిస్తానని ఆ పద్మాక్షమ్మ మీద ఒట్టు వేసి చెపుతున్నాను. నువ్వు మాత్రం నేను చెప్పినట్లు వినాలి" అని రాం మాధవ్ చేతిలో చెయ్యివేసాడు.

"వింటాను, తప్పకుండా నీ మాటలు వింటాను" అని మాధవ్ లేచాడు. మెల్లగా మెట్లు దిగాడు.

అయితే మాధవరావులో వెనుకటి శక్తి లేదు. ఉత్సాహం లేదు. ఏదో యాంత్రికంగా దిగుతున్నాడు.

రామచంద్రకు కళ్ళు నీళ్ళు తిరిగాయి. 'ఇంతటి చంచల స్థితిలో ఆఫీసులో మాత్రం ఎలా పనిచేయగలడా?' అనిపించింది.

ఊళ్ళో ఎవరైనా భూత వైద్యులున్నారేమో కనుక్కోవాలని అనుకున్నాడు.

(.... ఇంకా ఉంది)


# VIJAYA CORALS

**CORALS/PINK CORALS,JADES,PEARLS**

***AMERICAN DIAMONDS,RUBIES,SAFFIRES,EMERALDS***
***TURQUOISE,TIGER EYE,HEMATITE,GARNETS***
**CORAL ROSES,JADE LEAVES**
**GRADUATED CULTURED PEARL NECKLACES**
***OTHER COSTUME JEWELRY***

**AT DISCOUNT PRICES**

**CALL VIJAYA**
**BY APPOINTMENT ONLY**
**MAIL ORDERS ACCEPTED**
**(718) 523-4022**


# ఉత్తమ రచనల పోటీ

ఉత్తమ అమెరికాలో నివసిస్తున్న తెలుగు రచయితలను ఉత్తేజ పరచే ఉద్దేశ్యంతోనూ, ఔత్సాహిక రచయితలని ప్రోత్సాహిద్దామనే అభిలాషతోనూ, రెండు ఉత్తమ రచనల పోటీలు నిర్వహిస్తున్నాం.

| | | |
|---|---|---|
| ఉతమ కథానిక : | మొదటి బహుమతి | $ 116 |
| | రెండవ బహుమతి | $ 58 |
| ఉత్తమ గేయం: | మొదటి బహుమతి | $ 116 |
| | రెండవ బహుమతి | $ 58 |

ముఖ్య అంశాలు:

1. కథానికలు తెలుగులో పది పేజీలు (8 1/2 - 11సైజు వ్రాతలిపిలో మించకూడదు. గేయాలు తెలుగులో రెండు పేజీలకు మించకూడదు.

2. ఉత్తర అమెరికా నివాసులైన రచయితల అముద్రిత, స్వీయ రచనలు మాత్రమే పోటీకి అంగీకరింపబడతాయి. కలం పేరుతో వ్రాసినా అసలు పేరు, చిరునామా, ఫోను నంబరు మాకు తెలియాలి.

3. ఉత్తమ రచనల నిర్ణయం డాక్టరు పెమ్మరాజు వేణుగోపాలరావు (అట్లాంటా, జార్జియా) గారి ఆధ్వర్యంలో అజ్ఞాత న్యాయ నిర్ణేతలు విడివిడిగానూ, కలిసి, నిర్ణయిస్తారు.

4. బహుమతి పొందిన కథానికలు, ఇతర సృజనాత్మక కథలూ మా రాబోయే '' అమెరికా తెలుగు కథానిక'' - మూడవ సంకలనంలో ప్రచురింపబడుతాయి. బహుమతి పొందిన గేయాలూ ఇతర సృజనాత్మక గేయాలూ '' అమెరికా తెలుగు గేయం'' - మెదటి సంకలనంలో ప్రచురించబడతాయి.

5. అమెరికాలో నివసిస్తున్న రచయిత లందరినీ ఈ పోటీలో పాల్గొనమని కోరుతున్నాం. మీకు తెలిసిన ఔత్సాహిక రచయితలకి ఈ విషయం తెలియపరచి పోటీలో పాల్గొనమని ప్రోత్సాహించ గలరని మా అభిలాష.

6. రచనలు మాకు చేరపలసిన ఆఖరు తేదీ:

ధాత నామ సంవత్సర ఉగాది మార్చి 20, 1996

7. రచనలు పంపవలసిన చిరునామా:

Vanguri Foundation of America, Inc.,
Attention: Vanguri Chitten Raju
P.O.Box 1948
Stafford, TX 77497

ఇతర వివరాలకు

రాజు వంగూరి 713 493 9054 (ఇల్లు), 713 499 4444 (ఆఫీసు)

పి. వేణుగోపాల రావు 404 634 4982 (ఇల్లు), 404 727 4297(ఆఫీసు)

**1.** Bristlecone pines-some have lived for more than 4500 years. **2.** The General Sherman tree in California estimated weight is 6 tons. **3.** Bonsai trees. **4.** About 95 gallons. **5.** Deciduous trees. **6.** Six main groups - Broad leaf, Needle leaf, Palm, Cycad, Tree Ferns, Ginkgo. **7.** Photosynthesis - it converts energy from sun light and corbondioxide into sugar. **8.** Bark, Phloem, Cambin, Xylem, Sapwood, Hearthwood. **9.** Chlorophyll. **10.** They prevent avalanches and help prevent soil erosion. **11.** White Oak. **12.** American Holly. **13.** Red Oak. **14.** Sugar Maple. **15.** Hemlock. **16.** Red Maple. **17.** Asoka. **18.** Banyan tree. **19.** The Wye Oak tree in Wye Mills, Maryland. **20.** Redwood tree, located on the Pacific coast of the U.S. it is 362 feet tall and still growing.

## అంతా మె హెరేరా

అంతా మె హెరే మె హెరేరా.....జగ
మంతా మె హెరే మె హెరేరా..... //అంతా//
ఇదిరా నిజం..... తెలుసుకో..... //అంతా//

ఆదిశక్తీ హరిహర బ్రహ్మలు
అల్లా యజ్దాన్ ఆహురమజ్దా
కృష్ణుడు రాముడు క్రీస్తు మహమ్మదు
వారూ...వీరూ...మీరూ...నేనూ...
అంతా మె హెరేరా...జగ
మంతా మె హెరేరా.....
ఇదిరానిజం.... తెలుసుకో... //అంతా//

కంటికి అంతా కనబడుతున్నా
కంటికి ఎన్నో కనబడుతున్నా
కన్నది అంతా నిజమనుకున్నా
ఉన్నది మె హెరేరా ....
ఇదిరానిజం..... తెలుసుకో.... //అంతా//

సత్యమిదేరా....నిత్యమిదేరా
ఉన్నది మె హెరేరా....
అసలున్నది మె హెరేరా.....
ఇదిరానిజం.... తెలుసుకో..... //అంతా//.

- మంత్రవాది శ్రీరామమూర్తి
Edison, NJ




బ్రహ్మ మతి కార్టూనులు





Full Color • High Quality • Budget Based

**Arangetram**

**Invitations & Programs**

*Each Uniquely Designed in consultations with the Guru, Parents and Disciple.*





**ACCU-PRINTS, Inc.**

**(609) 627-2228**



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

## Financial Planning For:

- Education
- Business Issues
- Retirement Planning
- Tax Management
- Estate Planning Design
- Investments

**Call today for a free introductory consultation**

**Sekhar Vemparala MBA, CFP**
61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652
**(800) 437-8526**

AMERICAN EXPRESS®
FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**

Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents